



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం శ్రీ సత్యసాయి

శనివారం, 13 డిసెంబర్ 2025

పేజీలు 15


- ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రులు పయ్యావుల్ కేశవ్, సత్యకుమార్, ఎంపీలు, ఎమ్మెల్యేలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ రాష్ట్ర, జిల్లా నేతలు



అనంతలో అట్టహాసంగా అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

# అనంతలో... అట్టహాసంగా వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

పెద్ద ఎత్తున తరలివచ్చిన బీజేపీ, కూటమి నాయకులు, కార్యకర్తలు, నగరంలో భారీ బైకు ర్యాలీ



### అనంతపురము రూరల్ మేజర్ న్యూస్

మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బీహారి వాజ్‌పేయి విగ్రహా ఆవిష్కరణ శుక్రవారం నగరంలోని గుత్తి రోడ్డులో భారీగా తరలివచ్చిన బీజేపీ, కూటమి నాయకులు, కార్యకర్తల మధ్య అట్టహసంగా కొనసాగింది. తొలుత నగరంలోని చేరుకున్న అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర (అటల్ ఆశయం - మోదీతో సుసాధ్యం )కు స్థానిక కలెక్టరేట్ వద్ద జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.అక్కడి నుండి బైకులలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా గుత్తి రోడ్డు వరకు వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ వరకు చేరుకుంది. అనంతరం అక్కడ మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి, పయ్యావుల కేశవ్ , రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌లు అవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 3



## పంటలను కాపాడండి మహాప్రభో

చిత్రావతి నది పరివాహక రైతుల ఆవేదన

అభివృద్ధి పేరుతో పెద్ద ఎత్తున ఇసుక తరలించడానికి ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు

గోరంట్ల, మేజర్ న్యూస్ : చిత్రావతి నది నీటి పై ఆధార పడి సాగు చేస్తున్న మా పంటలు చేతికి అందకుండా పోయే పరిస్థితి ఏర్పడుతావుందని, కాపాడండి మహాప్రభో అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోరంట్ల మండల పరిధిలోని బూదిలి గ్రామ సమీపంలో వున్న చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో సుమారు 160 ఎకరాలలో నది నీటిపై ఆధారపడి వరి 3

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ మల్లీశ్వరి

ఉత్తర్వులను అందించిన వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్



అనంతపురం, మేజర్ న్యూస్: నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ మల్లీశ్వరి ను నియమిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులను జారీ చేశారు. 3

## బ్యాంకర్లు రుణాల లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలి..

- లక్ష్యసాధనలో నిర్లక్ష్యం ఉండరాదు.
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.
- బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలి.
- అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..




**అనంతపురము కలెక్టరేట్ మేజర్ న్యూస్..** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించి కేటాయించిన రుణాల లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిస్థాయిలో ఖచ్చితంగా చేరుకోవాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం (సెప్టెంబర్ 2025 క్వార్టర్)లో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం ముద్ర యోజన (పీఎంఎంవై), పీఎం సూర్యఘర్ యోజన, పీఎంఈజిపి, తదితర కేంద్ర, రాష్ట్ర పథకాలకు సంబంధించిన రుణాల లక్ష్యాలను ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. పలువురు బ్యాంకర్లు లక్ష్యాలను చేరుకోవడంలో పురోగతి తక్కువగా ఉందని, వెంటనే పురోగతి తీసుకురావాలన్నారు. పీఎం ముద్ర యోజన కింద లక్ష్యాలను చేరుకోవాలని చెప్పామని, అయితే పురోగతి తక్కువగా ఉందన్నారు. సిటీ యూనియన్ బ్యాంక్, బంధన్ బ్యాంక్, కోటక్ మహేంద్ర బ్యాంక్, తదితర బ్యాంకులు ఒకటి కూడా పీఎం ముద్ర యోజన రుణాలు మంజూరు చేయలేదని, వచ్చే సమావేశం నాటికి ఇందులో పురోగతి రావాలని, లేకపోతే తమ నుంచి ఎలాంటి సహకారం అందించమన్నారు. సమావేశానికి రాని బ్యాంకర్లకు మెమోలు ఇవ్వాలని, సమావేశానికి హాజరు కాలేదని వారి గురించి ఎస్ఎల్బీసీకి రాయాలన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..** ఆయా ఇంజనీరింగ్ శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆర్.అండ్.బి, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, సమగ్ర శిక్ష, మైనర్ ఇరిగేషన్, ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఇంజనీరింగ్ సెక్టార్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపడుతున్న రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం, విలేజ్ హెల్త్ క్లినిక్ ల భవనాల నిర్మాణం లక్ష్యం మేరకు మార్చినాటికి పూర్తి చేయాలని, విలేజ్ హెల్త్ క్లినిక్ లలో నెలకొన్న స్థలం సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్హెచ్ఎం స్కీం పనులు చేయకపోతే మార్చినాటికి నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని, ఎన్హెచ్ఎం పనులు జరిగేలా చూడాలన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద మంజూరు చేసిన పనులను చేపట్టాలని, పనులు పెండింగ్ ఉండడానికి వీలు లేదన్నారు. ఇప్పటికే మంజూరై గ్రౌండ్ చేసిన పనులను నెలలోపు పూర్తి చేయాలన్నారు. ఆర్.అండ్.బి పరిధిలో మొదలుకాని రోడ్డు పనులను మొదలుపెట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను లక్ష్యం మేరకు చేపట్టాలని, ఇందులో 52 పూర్తయ్యే స్థాయిలో ఉండగా, మొదలుకాని పనులు మొదలుపెట్టాలని, పూర్తిగా అన్ని పనులు గ్రౌండ్ చేయాలని, మార్చినాటికి లక్ష్యం చేరుకోవాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వారి సచివాలయం పరిధిలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను మానిటర్ చేయాలన్నారు. ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అన్ని రకాల ఇంజనీరింగ్ పనులు వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయలని ఆదేశించారు.

03

## శతజయంతి వేడుకలకు తరలిన తెలుగు తమ్ముళ్లు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : అటల్ ఆశయం, మోదీతో సుసాధ్యం కార్యక్రమంలో భాగంగా బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూర్ గ్రామానికి చెందిన తెలుగు తమ్ముళ్లు శుక్రవారం తరలి వెళ్లారు. శతజయంతి సందర్భంగా అనంతపురం పట్టణము నందు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాయదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆనంద్, మాజీ సర్పంచ్, కేశప్ప, రఫీ, నాగరాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం




వజ్రకరూర్, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని శ్రీ వినాయక దివ్యాంగుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ఎంపీడీవో దామోదర్ రెడ్డి, గుంతకల్ రెవెన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్, మల్లికార్జున, సర్పంచ్ మోనాలిసా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బెంజిమెన్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సాధారణ ప్రజానికం విభిన్న ప్రతిభావంతులు అనే తారతమ్యం లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరు సమాన అవకాశాలతో ఎదగాలనే ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. విభిన్న ప్రతిభావంతులలో అపారమైన ప్రతిభ ఉందని దాన్ని సరైన దారిలో వినియోగించుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలకు చెరుకోవచ్చని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ లు భరత్, మారెన్న, సంఘం నాయకురాలు లక్ష్మి, నాయకులు కాయగూరలు రహంతుల్లా, తిప్పమ్మ, మమత, లిల్లీ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌కు పరామర్శ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి ఇటీవల బెంగళూరు హాస్పిటల్లో హాట్ ఆపరేషన్ చేయించుకున్నారు. విష ˊయం తెలుసుకున్న ఉరవకొండ యువ నేత ప్రణయ్ రెడ్డి స్థానిక వైసిపి నాయకులతో కలిసి బెలుగుప్పలోని ఆయన నివాసానికి చేరుకొని వారిని వారి కుటుంబ సభ్యులని పరామ ర్శించారు. మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణులకు బేబీ కిట్లు పంపిణీ



గుత్తి, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమనూరు జయరాం తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజు ముందస్తులో భాగంగా శుక్రవారం గర్భిణీలకు బేబీ కిట్లను పంపిణీ చేశారు. పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఆసుపత్రి కమిటీ సభ్యులు చికెన్ శీనా, లాయర్ సోమశేఖర్, మండల కన్వీనర్ లక్ష్మి రంగయ్య గర్భిణీలకు బేబీ కిట్లతో పాటు బ్రెడ్లను పంపిణీ చేశారు.

**నేడు యువనేత గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలు :** గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలు గుత్తిలో జరుపుకుంటున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఈ వేడుకులకు గుత్తి మండలంతో పాటు పామిడి గుంతకల్లు నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొంటున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, టిడిపి నాయకులు ఈరన్న గౌడ్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిరపలో చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**హెచ్‌ఓ యామిని, శాస్త్రవేత్త డాక్టర్ యుగంధర్**




ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఖరీఫ్ లో సాగు చేసిన మిరప పంట కాయ దశలో ఉందని, పంటలో చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ యుగంధర్, డివిజన్ ఉద్యాన అధికారిని యామిని తెలిపారు. మండలంలోని నేరమెట్ల గ్రామంలో నల్ల తామర పురుగు, కాయ కుళ్ళు, బూడిద తెగుళ్ల నివారణపై శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ రైతు రవి సాగుచేసిన మిరప పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన శాస్త్రవేత్త డాక్టర్ యుగంధర్, హెచ్ ఓ యామిని మిరపలో బూడిద తెగుళ్లు, నల్ల తామర పురుగు, కాయ కుళ్ళు తెగులు ఉన్నట్లు గుర్తించారు. బూడిద తెగుళ్లు నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రా లీటరు లేదా ఎక్సో కొనజోల్ 2 ఎం ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. కాయ కుళ్ళు నివారణకు పోపీ కోనజోల్ 1ఎం ఎల్ లేదా 2.5 గ్రా కోపర్ హైడ్రాక్సైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేస్తే మేలన్నారు. నల్ల తామర పురుగు నివారణకు స్పైరో టెట్రామెట్ ( 150 శాతం ) ఓ డి 1.6 ఎం ఎల్ లేదా బ్రోపినలైడ్ 3 ఏం ఎల్ లేదా స్పైనటోరామ్ 1ఎం ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని అవగాహన కల్పించారు. సూక్ష్మ ధాతు మిశ్రమం 5గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది గంగాధర్, గ్రామ రైతులు వన్నారెడ్డి, భీమప్ప, జగన్నాథ్, పర్వత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాద్రి పల్లి ఉన్నత పాఠశాల జోనల్ లెవెల్ జూడో పోటీలు




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోనివెంకటాద్రి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళ్యాణ దుర్గం జోనల్ లెవెల్ జూడో లీగ్ పోటీలు 11వ తేదీ గురువారం అట్టహాసంగా జరిగాయి. ఈ పోటీలలో కళ్యాణదుర్గం జోన్ లోని వివిధ పాఠశాలలు ఈ జూడో పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో వెంకటాద్రి పల్లి పాఠశాల బాలుర విభాగంలో 8 గోల్డ్ మెడల్స్ తో ఛాంపియన్ షిప్ సాధించడం జరిగింది. అలాగే బాలికల విభాగంలో ఎర్రగుంట బాలికలు చాంపియన్షిప్ సాధించడం జరిగింది. ఈ పోటీలలో వెంకటాద్రిపల్లి జట్టు బాలురు 8 స్వర్ణాలు బాలికలు రెండు స్వర్ణాలు తో ఘనవిజయం సాధించింది. వీరికి మెడల్స్ ను మరియు ఛాంపియన్ ట్రోఫీస్ ను గ్రామ టీడీపీ నాయకులు సునీల్, శ్యామ్ టిడిపి నాయకులు పయ్యావుల శ్రీనివాసులు పేరు మీద స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ పోటీలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ శిరీష, ఉపాద్యాయులు వివేకానంద, రామకృష్ణ, నాయుడు, వెంకటేశ్వర్లు మరియు పీడీలు రాఘవేంద్ర, శ్రీనివాస్, కోటప్ప, శిరీష విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గడువు తీరిన రాగి పిండిని ఎందుకు ఉంచారు - ఫుడ్ కమిషన్ సభ్యురాలు



గుత్తి, మేజర్ న్యూస్ : గడువు తీరిన రాగి పిండిని పాఠశాల స్టోర్ రూమ్ లో ఎందుకు ఉంచారని హెచ్ఎం సుంకనను రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాల దేవి నిలదీశారు. శుక్రవారం పట్టణంలోని కర్నూలు రోడ్డు నందు గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాల దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న పౌష్టికాహారం సంబంధించి వస్తువులను తనిఖీ చేశారు. పాఠశాల స్టోర్ రూమ్ లో గడువు అయిపోయిన వస్తువులను ఆమె గమనించారు అనంతరం గడువు తీరిన రాగి పిండి వస్తువులను పాఠశాలలో ఎందుకు ఉంచారని హెచ్ఎం సుంకన్నను ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ప్రస్తుతం రాగి పిండిని పిల్లలకు పెట్టడం లేదని వారు ఆమెకు సమాధానం ఇచ్చారు. వాడని వస్తువులను బయటకు పడేయాలి గాని ఎందుకు ఉంచారన్నారు. అంతే కాకుండా వంటగది పరిశీలించారు వీటితోపాటు విద్యార్థు లకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయం పై విద్యార్థులను అది తెలుసుకున్నారు. డిప్యూటీ డిఇఓ మల్లారెడ్డి, డి.ఎస్.ఓ వెంకటేష్, డిసిఓ జయలక్ష్మి, ఎంఈఓ మనోహర్‌తోపాటు పాల్గొన్నారు.

## బాలకృష్ణ అభిమానులు, టిడిపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసిన ధర్మ తేజ



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : హిందూపురం శాసనసభ్యులు, పద్మభూషణ్ నట విశ్వరూపం, నటసింహ, నటించిన అఖండ 2 బాలకృష్ణ షో మొత్తం పార్టీ నాయకులకు, అభిమానులకు, ఎమ్మెల్యే సురేంద్రబాబు కేటాయించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు యువ నాయకులు దేవినేని ధర్మతేజ, తెలుగుదేశం పార్టీ నాయకులు, బాలకృష్ణ అభిమానులతో కలిసి, అఖండ 2 సినిమాను విక్షించారు. అనంతరం బాలయ్య అభిమానులతో భారీ కేకును ధర్మ తేజ కట్ చేశారు. యువ నాయకులు ధర్మతేజకు థియేటర్ యాజమాన్యం భారీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ధర్మ తేజ మాట్లాడుతూ హిందూపూర్ శాసనసభ్యులు, పద్మభూషణ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ అఖండ 2 సినిమాను బాలయ్య అభిమానులు పార్టీ నాయకులతో కలిసి చూడడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. నందమూరి బాలకృష్ణ ఎంతోమంది అభాగ్యులకు క్యాన్సర్ వ్యాధిన పడిన వ్యక్తులకు పార్టీలకు అతీతంగా బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా సామాజిక సేవలు చేస్తూ, రాజకీయంగా హిందూపూర్ ఎమ్మెల్యే గా ప్రజలకు సేవలు అందిస్తూ, రాష్ట్ర ప్రజలను బాలయ్య నటనకి ప్రజలను ఆకర్షితులు చేస్తున్నారని యువ నాయకులు ధర్మతేజ బాలయ్య పై ప్రశాంశ జల్లులు కురిపించారు. అదేవిధంగా థియేటర్లో జై బాలయ్య జై బాలయ్య అంటూ థియేటర్ ఆవరణలో మొత్తం మారుమోగింది.

## జూడోలో రాణించిన మాకొడికి విద్యార్థులు



శెట్టూరు, మేజర్ న్యూస్ : బెళుగుప్ప మండలం జెడ్పిహెచ్ఎస్ వెంకటాద్రిపల్లి లో జరిగిన డివిజనల్ స్థాయి జూడో లీగ్ మ్యాచ్ లో శెట్టూరు మండలం మాకొడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాణించారు. డివిజనల్ స్థాయిలో జరిగిన ఈ జూడో పోటీలలో పాఠశాలకు మొదటి సారి 13 పథకాలు అందినట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అన్నారు. గోల్డ్ మెడల్ - 1, సిల్వర్ - 9, కాంస్యం - 3, మాకొడికి పాఠశాలకు ఒకేసారి 13పతకాలు వచ్చేలా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి విద్యార్థులను ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించిన పీఈటి శిరీషని, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఉమాపతి, నాగిరెడ్డి, ఓబులేసు, ఉషారాణి, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్, అభినందించారు.

## విగ్రహ ఆవిష్కరణకు తరలిన తెలుగు తమ్ముళ్లు



కనేకల్లు, మేజర్ న్యూస్ : అనంత పురం జిల్లాలో గుత్తి రోడ్ లో జరగబోయే మాజీ ప్రధానమంత్రి వాజ్ పాయ్ విగ్రహ ఆవిష్కరణకు కూటమి ధర్మంలో భాగంగా కనేకల్ తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ ఎర్రగుంట వన్నరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ఉప్పర సంఘం డైరెక్టర్ ఆనందరాజు, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్,ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, టౌన్ అధ్యక్షులు అనిల్ చౌదరి, మాజీ కన్వీనర్ సుదర్శన్, వెంకటేష్ చౌదరి, నాగప్ప, బాయినేని నవీన్ తరలి వెళ్లారు.

## బ్యాంకర్లు రుణాల లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలి..

›› మొదటి పేజీ తరువాయి

సెంట్రల్ యూనివర్సిటీలో ఒక బ్యాంకు బ్రాంచ్ ను, ఏటీఎంను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. డిమాండ్ ఉన్నచోట మరూరు, నెలగొండ, సంతేకొండాపురం, తదితర బ్యాంకులు లేని గ్రామాల్లో ఆయా బ్యాంకులు నూతన బ్యాంకు బ్రాంచ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. . పశు సంవర్ధక మరియు మత్స్య రైతులకు కేసిసి కార్డులను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎంఈజీపీ కింద బ్యాంకుల వద్ద 255 దరఖాస్తుల పెండింగ్ ఉండగా, వాటిని పరిశీలన చేసి అర్హులైన వారికి రుణాలు అందించేలా చూడాలన్నారు. జిల్లాలో పీఎంఎఫ్ఎంఈ కింద కొత్త దరఖాస్తుదారులను నిబంధనల ప్రకారం గుర్తించాలన్నారు. బ్యాంకర్లు ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆయా బ్యాంకులు సిఎస్ఆర్ నిధులను ఉపయోగించుకోవాలన్నారు. పీఎంఈజీపీ కింద 20 లక్షలు వరకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, నిరుద్యోగులకు ఉపాధి చూపించాలనేది ఈ పథకం లక్ష్యంఅని, ఆ లక్ష్యం చేరుకునేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బ్యాంకర్లు వారికి వచ్చిన దరఖాస్తులలో రుణాల మంజూరుకు ఉన్న సమస్యలను తెలియజేయాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో, శెట్టూరు మండల కేంద్రంలో, దర్గాహొన్నూరు, తదితర అవసరం ఉన్నచోట ఆయా బ్యాంకులు బ్రాంచ్ లను ఏర్పాటు చేయాలన్నారు.

# "విశాఖ రైల్వేజోన్ కు తక్షణం 42 మంది సిబ్బందిని తాత్కాలికంగా బదిలీ చేయండి.."

### - తూర్పు తీర, ద మ రై జీఎం లకు రైల్వే బోర్డు ఆదేశం..




**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** తూర్పు తీర రైల్వే, దక్షిణ మధ్య రైల్వే జోన్ లలో వివిధ విభాగాలలో, కేటగిరీలలో పనిచేస్తున్న 42 మంది సిబ్బందిని తక్షణమే విశాఖ కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు తాత్కాలిక ప్రాతిపదికన బదిలీ చేయవలసిందిగా రైల్వే బోర్డు మ్యాన్ పవర్ ప్లానింగ్ సంచాలకులు ఏ.ఎస్.మెహ్రా శుక్రవారం ఆదేశాలు జారీచేశారు. అకౌంట్స్ విభాగంలో: తూర్పు తీర రైల్వే, ద మ రై ల నుంచి సీనియర్ సెక్షన్ ఆఫీసర్ కేటగిరీలో నలుగురు, ఎల్-1 కేటగిరీలో ఒకరు చొప్పున మొత్తం ఐదుగురిని బదిలీ చేయవలసిందిగా కోరారు. అడ్మినిస్ట్రేషన్ విభాగంలో: ప్రోటోకాల్/పబ్లిక్ రిలేషన్స్ ఇన్స్ స్పెక్టర్ ఒక్కో జోన్ నుంచి ఒకొక్కరు చొప్పున మొత్తం రెండు జోన్ లనుండి రెండు పోస్టులను, సివిల్ ఇంజనీరింగ్ లో: దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి జెఇ/ ఎస్ ఎస్ ఇ (వర్క్స్) ఒకరు, జెఇ/ ఎస్ ఎస్ ఇ (రైలు మార్గాల నిర్వహణ) ఒకరు, క్లరికల్ పోస్టులకై రెండు రైల్వే జోన్ ల నుండి ఇద్దరేసి చొప్పున, ఎల్-1 కేటగిరీలో తూర్పు తీర రైల్వే నుంచి ఒకరు చొప్పున మొత్తం ఐదుగురిని, కమర్షియల్ విభాగంలో: రెండు జోన్ ల నుండి ఇద్దరేసి కమర్షియల్ ఇన్స్ స్పెక్టర్ లను, క్లరికల్ కేటగిరీలో తూర్పు తీర రైల్వే నుంచి ఒకరిని,ఎల్ -1 కేటగిరీకి దక్షిణ మధ్య రైల్వే నుంచి ఒకరిని మొత్తం నలుగురిని, మెకానికల్ విభాగంలో: తూర్పు తీర రైల్వే నుంచి జెఇ/ఎస్ ఎస్ ఇ కేటగిరీలో ఒకరిని, క్లరికల్,ఎల్-01 కేటగిరీలలో దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి ఒక్కొక్కరు చొప్పున మొత్తం ముగ్గురిని, ఎలక్ట్రికల్ విభాగంలో: దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి జెఇ/ ఎస్ ఎస్ ఇ కేటగిరీలో ఒకరిని, క్లరికల్ కేటగిరీలో రెండు జోన్ ల నుండి ఇద్దరేసి చొప్పున, ఎల్-01 కేటగిరీలో దక్షిణ మధ్య రైల్వే నుంచి ఒకరిని మొత్తం నలుగురిని, **ఎస్ అండ్ టీ విభాగంలో:** దక్షిణ మధ్య రైల్వే నుంచి ఎస్ ఎస్ ఇ/టెలికాం, తూర్పు తీర రైల్వే నుంచి సిగ్నల్ విభాగం ఎస్ ఎస్ ఇ, క్లరికల్-1 పోస్టు, దక్షిణ మధ్య రైల్వే నుంచి ఎల్-01 కేటగిరీ నుంచి ఒకరు చొప్పున మొత్తం ఐదుగురిని, **ఆపరేటింగ్ విభాగంలో:** రెండు రైల్వే జోన్ ల నుండి ఇద్దరేసి ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ లను, తూర్పు తీర రైల్వే నుంచి క్లరికల్ కేటగిరీలో ఒకరిని, దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి ఎల్-01 కేటగిరీలో ఒకరిని కలిపి మొత్తం నలుగురిని, **పర్సనల్ విభాగంలో:** తూర్పు తీర రైల్వే నుంచి ఒక వెల్ఫేర్ ఇన్స్ స్పెక్టర్, రెండు క్లరికల్ పోస్టులను,ఎల్ -01 పోస్టులను, అలాగే దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి మరో ముగ్గురు క్లరికల్ పోస్టులను కలిపి మొత్తం ఆరుగురిని, **సెక్యూరిటీ (ఆర్ పి ఎఫ్) లో :** తూర్పు తీర రైల్వే నుంచి ఒక ఐ పి ఎఫ్, మరో కానిస్టేబుల్ పోస్టులను కలిపి తూర్పు తీర రైల్వే జోన్ నుంచి 20 మందిని, దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి మరో 22 మంది సిబ్బందిని వెరసి మొత్తంగా 42 మంది సిబ్బందిని దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు బదిలీ చేయవలసిందిగా రైల్వేబోర్డు తన ఆదేశాల్లో పేర్కొంది.



## విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తేనే ఆరోగ్యం ఆనందం

### ముందస్తు సమాచారం ఏమైనా అందిందా ?

**పెద్దవడుగూరు మేజర్, న్యూస్:** విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తేనే ఆరోగ్యం ఆనందం లభిస్తాయని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాలాదేవి పేర్కొన్నారు. పెద్దవడుగూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలల్లోని స్టాక్ పాయింట్ ను పరిశీలించిన అనంతరం బాలికలకు అందుతున్న భోజనం మరియు విద్యా బోధన విధాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి గర్భవతులు బాలింతలు కిశోర బాలికల వివరాలను ఆరా తీసి వారు అనారోగ్య సమస్యలకు గురికాకుండా అంగన్వాడి ఆశా కార్యకర్తల సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆరోగ్య సిబ్బందికే సూచించారు అలాగే లక్ష్మం పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు విద్యార్థులకు అందించే గుడ్డు చిన్నవిగా ఉండడంతో వాటిని వెనక్కి పంపించి మంచివి తీసుకుని రావాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శేషాచలానికి సూచించారు రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ మండలానికి వస్తున్నారని సమాచారం సంబంధిత అధికారి ముందస్తుగా అధికారులకు చేరవేయడంతో ఎలాంటి లోటు పాటు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టడం కొసమెరుపు ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు ఎంఈఓ రాముడు అధికారులు పాల్గొన్నారు.

### " తెలుగు రాష్ట్రాల మీదుగా అజ్మీర్ కు ప్రత్యేక రైలు"

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** తెలుగు రాష్ట్రాల మీదుగా మచిలీపట్నం-అజ్మీర్-మచిలీపట్నం మధ్య ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలును నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. మచిలీపట్నం నుండి అజ్మీర్ వెళ్ళే నంబర్ 07274 ప్రత్యేక రైలు ఈనెల 21న ఆదివారం ఉదయం 10:00 గంటలకు మచిలీపట్నం నుండి బయలుదేరి మంగళవారం మధ్యాహ్నం 03:30 గంటలకు అజ్మీర్ చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో అజ్మీర్ నుంచి మచిలీపట్నం వెళ్ళే నంబర్ 07275 ప్రత్యేక రైలు ఈనెల 28న ఆదివారం ఉదయం 08:25 గంటలకు అజ్మీర్ నుంచి బయలుదేరి మంగళవారం ఉదయం 08:30 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈరైళ్లు గుడివాడ, విజయవాడ,ఖమ్మం,డోర్నకల్, మహబూబాబాద్, వరంగల్లు,జమ్మికుంట, పెద్దపల్లి,కరీంనగర్, ధర్మాబాద్ తోపాటు, మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, రాజస్థాన్ స్టేషన్లలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

## పంటలను కాపాడండి మహాప్రభో

›› మొదటి పేజీ తరువాయి



మొక్క జొన్న, చెరకు, టమోటాతో పాటు ఇతర పంటలు సాగు చేస్తున్నామన్నారు. అభివృద్ధి పేరుతో ఇసుక కోసం కాంట్రాక్టర్లు నది ఒడ్డును పాక్షికంగా తొలగించి, పాలసముద్రం - పులేరు గంగంపల్లి సీసీ రోడ్ల నిర్మాణానికి, అలాగే బూదిలి వద్ద చిత్రావతి నదిపై నూతంగా నిర్మించతలపెట్టిన వంతెన నిర్మాణానికి నదిలో నిల్వవున్న నీరు అడ్డంగా ఉందని భావించిన సదరు కాంట్రాక్టర్ ఒడ్డులో నీటిని మట్టం తగ్గించేందుకు ప్రయత్నల్లో భాగంగా ఒడ్డుకు గండి పెట్టారని, దానివల్ల నీరు వెళ్లి పోతే పంటలు దెబ్బ తింటాయని వాపోయారు. ఇదే జరిగితే చిత్రావతి నది ఆధారంగా పంటలు సాగుచేసిన రైతుల పరిస్థితి అగమ్యాగోచారం కానుంది. అంతే గాక శ్రీ సత్యసాయి తాగునీటి పథకం కూడా నిర్వీర్యం కానుంది. వీటిని దృష్టిలో ఉంచుకొని, ఈ అనాలోచిత నిర్ణయం అమలును నిలుపుదల చేయాలని వారు కోరారు. దీనిపై రైతులు ఇరిగేషన్ ఎస్ఈ కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా చర్యలు తీకోవాలని క్రిందస్థాయి అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్గా డాక్టర్ మల్లీశ్వరి

›› మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా వ్యవహరిస్తున్న డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం ను అనస్థీషియా ఎస్ హెచ్ ఓ డి గా తిరిగి పంపారు. డాక్టర్ మల్లీశ్వరి ప్రస్తుతం నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా వ్యవహరిస్తున్నారు. ఆమె గతంలోనూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అనంతపురం సూపరింటెండెంట్ గా వస్తారని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. అయితే అనూహ్యంగా కేవిల్ సుబ్రహ్మణ్యం కు సూపరింటెండెంట్ గా అవకాశాన్ని కల్పించారు. ఆమె త్వరలోనే బాధ్యతలను స్వీకరించనున్నట్లు తెలిసింది.

## అనంతలో అట్టహాసంగా వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

›› మొదటి పేజీ తరువాయి





అనంతరం జరిగిన బహిరంగ సభకు బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షత వహించారు. ఈ సభలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈ దేశం నాది… ఈ దేశం కోసం నేను అని నమ్మిన మహానుభావుడు, దేహం ముక్కలైనా దేశం ముక్కలు కానివ్వబోనని చెప్పిన మహనీయులు అటల్ బిహారీ వాజ్ పేయి, మోదీ అని కొనియాడారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల అభిమానం చూరగొన్న మంచి విలువలు ఉన్న రాజనీతిజ్ఞుడు, కవి హృదయం కలిగిన మహనీయుడు అటల్ బిహారీ వాజ్ పేయి అని కొనియాడారు. దేశానికి సుపరిపాలన అందించిన ఆయనకు ఎలాంటి అవినీతి మచ్చ లేదని, నిష్కళంక వ్యక్తిత్వం వాజ్ పేయి అని పేర్కొన్నారు.

**విలువలతో ప్రపంచం గర్వించతగ్గ నాయకుడిగా ఎదిగిన వాజ్‌పేయి -బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్**

అటల్ జీ ఒక చిన్న బడి పంతులు బిడ్డగా తన విలువలు కలిగిన జీవితంతో అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచ వ్యాప్తంగా గర్వించదగిన ఒక నాయకుడిగా ఎదిగారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. నిజాయితీ కలిగిన రాజకీయాలు చేస్తూ దేశంలో అందరికీ అజాతశత్రువుగా తన జీవితాంతం దేశం కోసం దేశాభివృద్ధి కోసం పరితపించిన అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్ర ప్రతిష్ట చేయడం అదృష్టంగా భావిస్తున్నానని మాధవ్ తెలిపారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్,ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్,ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే అమిలినేని, అహుడా చైర్మన్ వరుణ్, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ అటల్ బిహారీ దేశానికి అందించిన సేవలు కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాపు రామచంద్రారెడ్డి, గుడిసె దేవానంద, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దయాకర్ రెడ్డి, రమేష్ నాయుడు రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీదేవి సీనియర్ నాయకులు అంకారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కిరణ్ గౌడ్,వసుంధర దేవి, దేవి రెడ్డి లక్ష్మీదేవి, రత్నమయ్య అల్లాడి రామచంద్రయ్య, జగన్మోహన్, ఆదిలక్ష్మి, లలిత్ కుమార్, జనసేన భవాని,జిల్లా వ్యాప్తంగా కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కంచి సముద్రంలో కనుల పండువగా దీపోత్సవం

**లేపాక్షి మేజర్ న్యూస్:-** మండల పరిధిలో గల కంచి సముద్రం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ గొందావలి సద్గురు బ్రహ్మ చైతన్య స్వాములవారి రథోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం దీపోత్సవ కార్యక్రమం కనుల పండుగ సాగింది,ఈ సందర్భంగా వేదమంత్రాలతో ఆలయము లో కొలువైన సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి మూల విరాట్ విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆశేష జన సందోహం నడుమ మేళ తాళాలతో మహిళలు బాలికలు భక్తి శ్రద్ధలతో జ్యోతులతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు, పురవీధుల గుండా ఊరేగింపుగా వచ్చిన జ్యోతులు ఆలయ ప్రదర్శన గావించి స్వామివారికి సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు, ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని స్వామి వారికి పూజలు జ్యోతుల మహెూత్సవాన్ని తిలకించి తమ భక్తిని చాటుకున్నారు.

## బాల్య వివాహ రహితంగా రూపొందించేందుకు కృషి చేయాలి..

### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్




**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి జిల్లాను వంద శాతం బాల్య వివాహ రహితంగా రూపొందించేందుకు అధికారులందరూ సమన్వయంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శ్రీ సత్యసాయి జిల్లా “మిషన్ వాత్సల్య పథకం”లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో బాల్య వివాహ ముక్తభారత్ 100 రోజుల అవగాహన కార్యక్రమం అమలు కార్యాచరణ పై సంబంధిత అధికారులకు జిల్లా స్థాయి సమీక్ష నిర్వహించారు. బాల్య వివాహరహిత ప్రచార క్యాంపెయిన్ బ్యానర్ పైజిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సంతకం చేశారు.బాల్య వివాహ ముక్త భారత్ 100 రోజుల క్యాంపెయిన్ సెల్ఫీ పాయింట్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

## విద్యార్థినులను పరామర్శించిన జెసి ప్రభాకర్ రెడ్డి

### ఆరోగ్య పరిస్థితిపై ఆరా వారితో ప్రత్యేకంగా మాట్లాడిన జేసీ ప్రభాకర్ రెడ్డి



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 12:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కె ఎస్ ఆర్ జూనియర్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయాన్ని తెలుసుకున్న జేసీ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఉదయం వారిని పరామర్శించారు. బుధవారం సూపర్ వాస్మోల్ తాగి నలుగురు విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన నేపథ్యంలో ఆయన వారిని పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని సంబంధిత వైద్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా వారితో మాట్లాడారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భవిష్యత్తులో ఉత్తమ స్థాయికి ఎదిగేందుకు తగిన తోడ్పాటును అందిస్తానని వారికి భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన విషయాన్ని ప్రత్యేకంగా వారితోనే మాట్లాడారు. భయపడాల్సిన అవసరం లేదని తాను అండగా ఉంటానని వారికి భరోసా అందించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులతోనూ ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థులు ఎంతో ధైర్యవంతంగా ఉండాలని తెలిపారు. భవిష్యత్తు వారిదేనంటూ వివరిస్తూ ఎలాంటి ఒడిదుడుకులనైన ఎదుర్కొనే సామర్థ్యం కలిగి ఉండాలన్నారు.

## వికలత్వం శరీరానికి మాత్రమే కానీ మేధస్సుకు కాదు

### అన్ని రంగాల్లో విభిన్న ప్రతిభావంతులే రాణింపు.. ఎమ్మెల్యే



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** సమాజంలో సకలాంగులతో పాటు దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు.పుట్టపర్తి సాయి అరామం లో శుక్రవారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,దివ్యాంగుల సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గుడిపూడి నారాయణస్వామి తో కలసి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతిభలో దివ్యాంగులు సకలాంగులకు దీటుగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. వికలత్వం శరీరానికి మాత్రమే కానీ మేధస్సుకు కాదన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా విభిన్న ప్రతిభావంతులు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన క్రీడల్లో రాణించి ఖ్యాతి సంపాదిస్తున్నారని అందుకు ఉదాహరణ ఈ మధ్య అంధుల మహిళల క్రికెట్ ఛాంపియన్ గా భారత్ జట్టు నిలిచిందని ఆ జట్టుకు నాయకత్వం వహించిన మన ప్రాంత కుమారి దీపికానే ఉదాహరణ అన్నారు. అదేవిధంగా భౌతిక శాస్త్రంలో స్టీఫెన్ విలియం ఫకింగ్, సుధా చంద్రన్ ,శేఖర్ నాయక్,టీ సీ దీపికా లాంటి ఎంతో మంది శాస్త్రవేత్తలుగా క్రీడాకారులుగా సినీ గాయకులుగా నాట్య కళాకారులుగా వివిధ రంగాల్లో రాణించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మొట్ట మొదటి సారిగా పెన్షన్లను రెట్టింపు చేసి దివ్యాంగులకు ఆర్థికంగా చేయూత నిచ్చి అండగా నిలిచారని పేర్కొన్నారు. దేశంలో అత్యధిక పెన్షన్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ వర్గానికి న్యాయం జరగలేదని విమర్శించారు. అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజలు గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే కోరారు. సంకల్పం ఉంటే సకలాంగులకు దీటుగా దివ్యాంగులు ఏదైనా సాధించవచ్చని కొన్ని రంగాల్లో అక్షరాల నిరూపిస్తున్నారని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సకలంగుల కంటే దివ్యాంగులు అత్యంత ప్రతిభావంతులని కొనియాడారు. దివ్యాంగులు అంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రత్యేక అభిమానం అని అందుకే కూటమి ప్రభుత్వంలో ఆ రంగాలకు ఏడు వరాలు ప్రకటించారని అందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించే విధంగా అవకాశం కల్పించాలని పేర్కొన్నారు అంతేకాకుండా మహిళలకు ఇచ్చిన విధంగానే దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి పెద్దపీటవేశారని గుర్తు చేశారు. వికలాంగులకు జిల్లా కేంద్రంలో వికలాంగుల భవన్ ఏర్పాటు చేయాలని వారు కోరిక మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇల్లు ఇంటి పట్టాలు పెన్షన్లు రేషన్ కార్డులు తోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పిస్తామని పేర్కొన్నారు. దివ్యాంగులు ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అంతకుముందు వికలత్వం కలిగిన కళాకారులు ప్రదర్శించిన నాట్యాన్ని తిలకించారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తూ అత్యంత ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, నారాయణస్వామి చేతులమీదుగా ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ, డి ఆర్ డి ఏ వెలుగు పిడి నరసయ్య ,దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు డీఎస్డీఓ కిషోర్ ,రాష్ట్ర వడ్డెర్ల డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు,,టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,వివిధ విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలి

**మడకశిర, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలోఉన్న క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు అర్జీలను స్వీకరించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## డిస్కవరీ అనిల్ సేవలు అమోఘం..

### పారిశుద్ధ్య కార్మికుల సంరక్షణకు చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకం...

### కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందజేసిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురం నగరపాలక సంస్థ ఆవరణలో డిస్కవరీ అనంతపురం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్, తదితరులతో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛంద సంస్థ ఉచితంగా అందిస్తున్న సేఫ్టీ పరికరాలను అందజేశారు. ప్రతి కార్మికునికి 100 మాస్కులు, 10 ఎన్ 95 మాస్కులు, అధునాతన ఫైర్ బోల్డ్ షూ లు, సేఫ్టీ గ్లాసెస్ లను డిస్కవరీ అనంతపురం సంస్థ ద్వారా అందించారు. ఈ సందర్భంగా డిస్కవరీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అనిల్ కుమార్ ను చైర్మన్ పట్టాభి, ఎమ్మెల్యే దగ్గుపాటి అభినందించారు. అలాగే పర్యావరణహిత బట్ట సంచులను, షూ, కళ్ళ జోల్లు, మాస్క్ లు, గ్లౌవ్స్ తదితర పరికరాలను పలువురు పారిశుధ్య కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.



### డిస్కవరీ అనిల్ సేవలు అమోఘం... పట్టాభి ప్రశంస..

అనంతపురం అనిల్ ఇంటి పేరుకు తగ్గట్టుగానే అనంతపురం అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో డిస్కవరీ సంస్థ ద్వారా అనిల్ అందిస్తున్న సేవలు అమోఘమని స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర చైర్మన్ పట్టాభి ప్రశంసించారు. ఆయన సేవలను గుర్తించి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు కూడా అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా అనిల్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనడంతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. పారిశుధ్య కార్మికుల సంరక్షణకు అనిల్ తపన తనను ఎంతగానో ఆకట్టుకుందని పట్టాభి అన్నారు.

# రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపండి

**ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**చెన్నేకొత్తపల్లి టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం**

**అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న సునీత**

**రూ.12లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే**



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్ :** రెవిన్యూ సమస్యలు పాటు ఇతర భూ వివాదాలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు సూచించారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు టీడీపీ కార్యాలయానికి వచ్చి అర్జీలు ఇచ్చారు. ప్రతి ఒక్కరితో ఓపికగా మాట్లాడుతూ ఆమె సమస్యలు తెలుసుకున్నారు. ఇందులో ఎక్కువగా రోడ్లు, పంచాయతీరాజ్ విభాగం, రెవెన్యూ, పింఛన్లు వంటి వాటిపై అర్జీలు ఇచ్చారు. ఇందులో కొన్నింటికి అక్కడిక్కడే పరిష్కారం చూపారు. మరికొన్నింటికీ నిర్ణీత వ్యవధిలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ చెన్నేకొత్తపల్లి మండలంలో గతంలో చాలా భూవివాదాలు ఉండేవని.. గతంలో కొందరు నాయకులు ఇష్టానుసారం భూ ఆక్రమణలకు పాల్పడటం, రికార్డులు మార్చడం వంటివి చేశారన్నారు. వీటి వలన ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. తాము అధికారంలో వచ్చాక వాటికి పరిష్కారం చూపిస్తున్నామన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి కచ్చితమైన పరిష్కారం చూపిస్తామన్నారు. అనంతరం నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని పార్టీకి సంబంధించిన కార్యక్రమాలతో పాటు, ప్రభుత్వ పథకాలపై ప్రచారం వంటి వాటి మీద చర్చించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేసారు. మరోవైపు చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల, కస్తూరిబా బాలికల పాఠశాల సమీపంలో సీ.సీ రోడ్డును ప్రారంభించారు. 12 లక్షల రూపాయల మండల పరిషత్ మరియు పంచాయతీ నిధులతో ఈ రోడ్డును నిర్మించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులతో ముచ్చటించి విద్య, వసతి గృహంలో సౌకర్యాల గురించి ఆరా తీశారు. అక్కడే నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణాలను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు.

## భారత జట్టులో చోటు దక్కించుకున్న కదిరి క్రీడాకారిణి సబాఖానం



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** గోల్ షాట్ బాల్ భారత క్రీడా జట్టులో కదిరి పట్టణంలోని నిజాంవలి కాలనీకి చెందిన ఫరాన్ సభ ఖానం చోటు దక్కించుకున్నట్లు గోల్ షాట్ బాల్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు ఎన్. రాజేంద్రప్రసాద్, ముఖ్య కార్యదర్శి ఎం. మనోహర్ రెడ్డి, ఉమ్మడి అనం తపురం జిల్లా కార్యదర్శి ప్రసన్న కుమార్ లు శుక్రవారం తెలిపారు. తండ్రి పఠాన్ నవీద్ ఖాన్, తల్లి నస్రీన్ ఖానం ల కుమార్తె సభ ఖానం ప్రస్తుతం డిగ్రీ చివరి సంవత్సరం చదువుతోంది. గత 10 సంవత్సరాలుగా సభ క్రీడల్లో రాణిస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని సత్తా చాటింది. నేపాల్ దేశం లోని ఖాట్మండులో ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు జరిగే గోల్ షాట్ బాల్ సౌత్ ఏషియన్ ఛాంపియన్ షిప్ క్రీడల్లో సభ పాల్గొంటున్నట్లు వివరించారు. కాగా కదిరికి చెందిన క్రీడా కారిణి సభ దేశం తరపున గోల్ షాట్ బాల్ క్రీడలో పాల్గొ నడం గర్వకారణమని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారత జట్టు విజయం సాధించేలా సభ క్రీడల్లో మంచి నైపుణ్యం ప్రదర్శించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కొత్తపల్లె క్రాస్ వద్దు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హిందూపురం రహదారిలో కొత్త పల్లె క్రాస్ వద్ద నాలుగు వైపుల స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడం వల్లనే వాహనాలు అతివేగమేముగా రావడం,నాలుగు వైపుల నుండి వాహనాలు రావడం చేత ఇక్కడ ఇప్పటికే అనేక యాక్సి డెంట్లు జరుగుతున్నాయని ,కావున ఇప్పటికైనా సంబంధిత అధికా రులు ఇక్కడ స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటి చేయాలని సోమం దేపల్లి మండల జనసేన పార్టీ మండల నాయకులు రంగేపల్లి నాగరాజు ఒక ప్రకటనలో కోరారు.





# ఎన్నికలు ముఖ్యం కాదు

## విద్యార్థుల భావితరాల భవిష్యత్తే ముఖ్యం

**నియోజకవర్గంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేవిధంగా పనిచేస్తే సహించేది లేదు.**

**విద్యార్థుల పట్ల అజాగ్రత్తగా ఉన్న మీరు ఇకపై మారకుంటే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుంది.**

**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**

**మడకశిర, మేజర్ న్యూస్:** ఎన్నికలు ముఖ్యం కాదని విద్యార్థుల భావితరాల భవిష్యత్తే తమకు ముఖ్యమని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు, బిసి వెల్ఫేర్ మరియు ఎస్.సి వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ,250 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో 25 టాయిలెట్ గదులు అందుబాటులో ఉన్నప్పటికీ అందులో రెండు బాత్రూం గదులలో ఒక గదికి వాకిలి కూడా లేదని ఇంత అజాగ్రత్తగా మీరు పిల్లలను చూసుకుంటున్నారా అని ఆయన వార్డెన్ లను, ప్రిన్సిపాల్ లను ప్రశ్నించారు., నియోజకవర్గంలో ఉన్న కొన్ని గురుకుల, కస్తూరిబాయి, హాస్టల్లో పర్యటించి లోపాలను గుర్తించి సూచించిన మీరు మారకుండా వ్యవహరిస్తే విద్యార్థులు ఏ విధంగా నివసిస్తూ, ఏ విధంగా చదువులు నేర్చుకుంటారన్నారు. మీ పిల్లలతో సమానంగా విద్యార్థులను చూసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ లు, వార్డెన్లు బాధ్యతగా వ్యవహరించకపోతే ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్లో విద్యార్థులు ఎలా ఉంటారన్నారు.. కొంతమంది అజాగ్రత్తగా వ్యవహరించడం వల్ల కుళ్ళిపోయిన కూరగాయలు వంటకు ఉపయోగించడం వల్ల అవి తిన్న పిల్లల ఆరోగ్య పరిస్థితి ఏం కావాలి అని ఒక్కసారైనా గమనించారా మీరు అని ప్రశ్నించారు.. మీ పై అధికారులు వచ్చి న రిపోర్టు రాసిన మాలాంటి వాళ్లు వచ్చిన మీరు మారకపోతే ఏ వ్యవస్థకు మీరు బాధ్యతగా పనిచేస్తారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్మి హాస్టల్లలో వదిలి వెళ్తారన్నారు.. విద్యార్థుల పట్ల అజాగ్రత్త వహించకుండా విద్యార్థులను తమ పిల్లలుగా భావించి జాగ్రత్తగా చూసుకోవాలన్నారు, ఇకపై ఎప్పుడైనా వచ్చి పరిశీలించినప్పుడు ఫిర్యాదులు రాకుండా ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నియోజకవర్గంలోని రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ లు, బిసి వెల్ఫేర్ మరియు ఎస్సీ వెల్ఫేర్ హాస్టళ్ల వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐసిడిఎస్ టీచర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే పరిటాల సునీత...



**రామగిరి మేజర్ న్యూస్:** నేడు ఐ సి డి ఎస్ టీచర్లకు సెల్ ఫోన్ లను పంపిణీ చేయనున్నట్లు రామగిరి మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ లతా కిరణ్ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ నేడు రామగిరి లోని ఎంపీడీవో కార్యాలయం లో ఉదయం 10 గంటలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ రామగిరి, కనగానపల్లి, చెన్నె కొత్తపల్లి మూడు మండలాల ఐసిడిఎస్ టీచర్లు అందరికీ సెల్ ఫోన్లను పంపిణీ చేస్తారని ఆమె తెలిపారు. అలాగే ఈ సెల్ ఫోన్ల వల్ల ప్రతిరోజు అంగన్వాడి సెంటర్లలో విద్యార్థుల హాజరు, వారి మెనూ ను నమోదు చేయడం అంత చాలా పారదర్శకంగా జరుగుతుందని ఆమె తెలిపారు.

## విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

**సమస్య వస్తే వెంటనే పోలీసులను ఆశ్రయించండి: డీఎస్పీ**



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మహిళా భద్రత అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కదిరి డీఎస్పీ శివనారాయణ స్వామి మాట్లాడుతూ విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శక్తి యాప్ విని యోగం, అత్యవసర సేవలైన డయల్ 100, 112, 1098, వివరించారు. పోస్కో, పిల్లల వివాహ నిషేధ చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ బాల్యవివాహం శిక్షార్హ నేరమని, ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. అపదసమయంలో పోలీసులు విద్యార్థుల తోపాటు ఉంటారని హామీ ఇచ్చిన డీఎస్పీ, విద్యతో పాటు సామాజిక బాధ్యత పెంపొం దించుకోవాలని విద్యార్థినులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఎస్సై గోపి, పోలీసు సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

**అనంతపురం బయలుదేరిన తాడిమర్రి మండల బీజేపీ నేతలు**



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ శుభ సందర్భంగా, అనంతపురం నగరంలో జరిగే ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి హాజరయ్యేందుకు తాడిమర్రి మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు కాన్వాయ్‌తో శుక్రవారం ఉదయం బయలుదేరారు. మండల బీజేపీ అధ్యక్షుడు దేవర రామ్మోహన్ ఆధ్వర్యంలో ఈ ప్రయాణం ప్రారంభమైంది. వాజ్‌పేయి గారు దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం తమకు గర్వకారణమని రామ్మోహన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కాన్వాయ్‌లో మండల పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో మండల ఉపాధ్యక్షులు అనుగుత్తి రమణ, మండల ఉపాధ్యక్షులు రామాంజనేయులు కొంకా నాగార్జున నాగభూషణం, కృష్ణం నాయుడు, వీరారాఘవ, రమేష్, షేక్షవాలి, ప్రసాద్, గంగయ్య,తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు వాజ్‌పేయి అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ అనంతపురం వైపుగా కదిలారు.

## హిందూపురంలో అఖండ 2 సినిమా ను తిలకించిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు.



**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 సినిమా ను మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు స్థానిక పట్టణంలోని లక్ష్మి థియేటర్లో తిలకించారు. శుక్రవారం సాయంత్రం లక్ష్మీ థియేటర్లో ప్రదర్శించిన అఖండ 2 సినిమాను ఎమ్మెల్యే రాజు తోపాటు టిడిపి నాయకులు తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన అభిమాన నటుడు బాలకృష్ణ నటించిన సినిమా ను హిందూపురం కు వచ్చే చూడటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక టిడిపి నాయకులు సుమోసిన, మోదా శివ, మహేష్, నాజర్, తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ.20వేలు విరాళం



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** గార్లదిన్నె మండలం కనంపల్లి గ్రామం లో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబ శివారెడ్డి, శింగనమల మాజీ ఎమ్మెల్యే పద్మావతి రూ.20,000 విరాళాన్ని ప్రకటించారు. ఈ విరాళాన్ని విగ్రహ నిర్మాణ నిర్వాహకులకు వైఎస్ఆర్‌సీపీ యువ నాయకుడు ఆలూరు ఎర్రి స్వామి రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు.విరాళాన్ని అందించినందుకు ఆలూరు దంపతులకు కనంపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ గార్లదిన్నె మండలం నాయకుడు నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎనుగుగుండు తండాకు చెందిన కొర్ర రేణుక ఈ నెల 3న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు సమీప గ్రామాల్లో గాలించినా ఆమె సమాచారం లభిం చలేదు. రేణుక భర్త కొర్రబాబు నాయక్ శుక్రవారం తనకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అదృశ్యమైన మహిళ గురించి ఎవరైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే తనకల్లు పోలీస్ స్టేషన్ లోగాని లేదా 100, 112 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ గోపి తెలిపారు.

# సైకిళ్లు ఇచ్చి నడక కష్టాలు తగ్గించారు

**- మరింత చదివి ఫలితాలు తీసుకొస్తాం**
**- మంత్రి సత్యకుమార్ యాదవ్ కు రుణపడి ఉంటాం**
**- ధర్మవరంలో 10వ తరగతి విద్యార్థులు**



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: గురువారం ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి 1098 మంది విద్యార్థులు ఉచిత సైకిళ్లను అందుకున్న నేపథ్యంలో, విద్యార్థులు శుక్రవారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్పందిస్తూ, మేము చదువుకునేలా, పాఠశాలకు సమయానికి చేరుకునేలా సైకిళ్లను అందించి మాకు ఎంతో అండగా నిలిచారు. మీ ప్రోత్సాహంతో మరింత కష్టపడి చదువుకుంటాం. ఈ సైకిళ్లను ఉపయోగించి ప్రతిరోజూ ఇన్ టైమ్‌లో పాఠశాలను చేరుకుంటాం. పదో తరగతి పరీక్షల్లో 90% నుండి 100% ఉత్తీర్ణత సాధించి, మిమ్మల్ని గర్వపడేలా చేస్తాం అని తెలిపారు. విద్యా ప్రవేశాన్ని మెరుగుపర్చేందుకు, పాఠశాల హాజరు శాతాన్ని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## విద్యుత్ భద్రత
# మనందరి బాధ్యత





**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్** విద్యుత్ భద్రత మన అందరి బాధ్యత అని విజిలెన్స్ సీఐ విశ్వనాథ చౌదరి తెలిపారు. కళ్యాణ్ దుర్గం డివిజన్ లో శుక్రవారం విద్యుత్ శాఖ మరియు విజిలెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోల్ టు పోల్ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, షిఫ్ట్ ఆపరేటర్లు, గ్రేడ్ 2 జేఎల్ఎం నుండి లైన్ ఇన్స్పెక్టర్ స్థాయి వరకు విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సిఐ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. అనుమతి లేని వ్యక్తులకు ఎట్టి పరిస్థితులలో లైన్ క్లియరెన్స్ ఇవ్వకూడదని తెలిపారు. సబ్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిబ్బంది అవినీతి కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యుత్ సమస్యల పట్ల తక్షణమే స్పందిస్తూ ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. ఈ సందర్భంగా కమర్షియల్ విభాగపు డి ఈ రామకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ స్టేషన్లలో పరికరాల వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఈఈ రాజశేఖర్ డి ఈ లు ఏ ఈ లు పాల్గొన్నారు.

# వాజ్‌పేయితోనే జాతీయ రహదారులు, గ్రామీణ అభివృద్ధి

**అటల్ ఆశయం ప్రధానమంత్రి మోదీ తోనే సాధ్యం**
**మాజీ ప్రధాని విగ్రహావిష్కరణలో... ఎమ్మెల్యే సురేంద్రబాబు**





కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : భారతదేశ, మాజీ ప్రధాని ఆటల్ బీహార్ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ జాతీయ రహదారులు, గ్రామీణ అభివృద్ధి, స్వర్ణ చతుర్భుజి, సర్వ శిక్ష అభియాన్, గ్రామీణ సడక్ యోజన్, విమానాశ్రయాలు, ఓడరేవులు, పోషణ హనుపరీక్ష ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం మాజీ ప్రధాని వాజ్ పేయి హయాంలో జరగాయని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. మాజీ ప్రధాని విగ్రహావిష్కరణలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. అటల్ బీహార్ వాజ్ పేయి ఆశయాలను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుసాధ్యం చేస్తున్నారన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్, ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, దగ్గుపాటి ప్రసాద్, కాలువ శ్రీనివాసులు, స్వచ్ఛ్ ఆంధ్ర చైర్మన్ కొమ్మరెడ్డి పట్టాభిరామ్, బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించిన ఎస్సై



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలంలోని మందగ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు, ఆ స్థావరంపై తన సిబ్బందితో కలసి శుక్రవారం దాడి చేసి అరెస్ట్ చేశామని ఎస్ఐ లోకేష్ కుమార్ మీడియాకు తెలిపారు. 7గురు నిందితులను పట్టుకుని, వారి నుండి 12 వేల 430 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. సామాన్యుడికి న్యాయం, ఆడపడుచులకు రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణే తన వృతి ధర్మంగా ధ్యేయంగా పని చేస్తానని, కావున మండల ప్రజలు ప్రతిఒక్కరు భాగస్వామ్యులు కావాలని ఎస్సై లోకేష్ కుమార్ కోరారు.

## శ్రీ అయ్యప్ప స్వామి
# దేవాలయంలో తులాభారం



కనేకల్లు, మేనేజర్ న్యూస్ : కనేకల్లు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు భక్తులు సర్వశెట్టి అరుణమ్మ రమేష్ దంపతుల కుమారుడు సాయి చరణ్ మ్రొక్కుబడి మేరకు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో తులాభారం చేయించి మొక్కుబడి తీర్చుకున్నారు. గత సంవత్సరం సర్వశెట్టి సాయి చరణ్ తమ పనులు కావాలని మొక్కుకోవడంతో అయ్యప్ప స్వామి కరుణించి మంచి చేశాడని అందుకుగాను మ్రొక్కు తీర్చుకున్నట్లు తెలిపారు. తన కుమారుడను త్రాసులో కూర్చోబెట్టి తన కుమారుడు ఎంత బరువు ఉన్నాడో అంత తోక బెల్లం మరియు బియ్యం బ్యాళ్లు తులాభారం చేసి దేవాలయానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురు స్వాములు తిమ్మప్ప, చిక్కన్న, నాగప్ప, ప్రకాష్, పూజారి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో వాహనాల వేలం

**ఎక్సైజ్ సీఐ చంద్రమణి.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 16వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో రెండు వాహనాలైన ఒక టాటా ఇండికా కార్ ఒక ద్విచక్ర వాహనమును బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ చంద్రమణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి పుట్టపర్తి సమక్షంలో ఈ వేలంపాట నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బహిరంగ వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డుతో పాటు రెండు వేల రూపాయలు టోకెన్ అమౌంట్ చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగల వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడులు..

**ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్**



ధర్మవరం రూరల్ పరిధిలోని మాలగుండ్లపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న రాబడిన సమాచారం మేరకు ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మవరం రూరల్ ఎస్సై శ్రీనివాసులు , తమ సిబ్బందితో పేకాట స్థావరంపై మెరుపు దాడులు నిర్వహించి 13 మంది పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేయడంతో పాటు రూ 38,400 నగదును, 12,ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## ఘనంగా వందేమాతర గీతం వేడుకలు...



రామగిరి మేజర్ న్యూస్: వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మన భారత ప్రభుత్వం భారతదేశవ్యాప్తంగా వందేమాతరం వేడుకలు జరుపుకుంటూ ఉంది .ఈ సందర్భంగా శుక్రవారం రామగిరిలో ఉన్న శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలలో కూడా వందేమాతరం వేడుకలను ప్రతి శుక్రవారం చివరి పీరియడ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శిరిడి సాయి విద్యానికేతన్ అధినేత ముత్యాలప్ప మాట్లాడుతూ వందేమాతరం గీతం ఎందుకు రాయవలసి వచ్చింది బ్రిటిష్ వాళ్ళ మన భారతీయులు తిరగబడి పోరాటం చేయాలని లక్ష్యంగా బంకించంద్ర చటర్జీ రాసిన గీతమే ఈ వందేమాతరం ఈ గీతం భారతీయుల్లో ఉత్తేజాన్ని, విప్లవాన్ని రేకెత్తించింది అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా గ్రామాలలో అభిరుద్ధి పరుగులు పెట్టిస్తామని తెలుగుదేశంపార్టీ నాయకులు నాయకులు తెలిపారు. దానిలో భాగంగా ఎగురు గంగంపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజా కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో యన్ ఆర్ జీ యస్ నిధులతో మండల వ్యాప్తంగా సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని ఎగువ గంగంపల్లిలో కూడా రూ. 4లక్షలు వ్యయంతో సీసీ రోడ్డు నిర్మిచడానికి పూజా నిర్వహిచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, కూటమి నాయకులు మాజీ సర్పంచ్లు, మాజీ ఎం.పీ.టీ.సీలు గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండలంలోని ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమం అనంతపురం ఏ డి ఏ జీఎం అల్తాఫ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో జరిగినది. యాడికి లోని శ్రీ వెంకట్ ఫర్టిలైజర్స్, సుఫలా ఫర్టిలైజర్స్ అలాగే రాయల్ చెరువులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, న్యూ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణాలలో తనిఖీలు చేపట్టడం జరిగినది. తనిఖీల్లో భాగంగా శ్రీ వెంకట్ ఫర్టిలైజర్ దుకాణంలో ఓ ఫారంలో అనుమతి అయిపోయినా కూడా అమ్మకాలు మరియు నిల్వలు ఉండడం గుర్తించి అలాగే రైతులకు ఇచ్చే బిల్లులలో ఎటువంటి వివరాలు రాయకుండా ఇవ్వడం గమనించి ఫ్యాక్ట్ కంపెనీకి చెందిన 38 టన్నుల ఎరువులు వాటి విలువ రూ. 7,44,405లు సీజ్ చేసి కోర్టుకు సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా పాల్గొన్నారు.

www.suryaa.com

## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లెను కలిసిన సిఏపిఎఫ్ మాజీ సైనికులు

### శ్రీ సత్యసాయి జిల్లాలో మాజీ సైనికుల కార్యాలయం, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వినతి



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా సెంట్రల్ ఆర్మ్ పోలీస్ ఫోర్స్ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మరియు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ని కలిసిన మాజీ మాజీ సైనికులు వారు మాట్లాడుతూ కార్యాలయానికి మరియు ఇంటి స్థలాలను కేటాయించాలని విన్నవించుకున్నారు గతంలో కూడా మేము అనేకమార్లు అధికారులకు అర్జీల రూపంలో ఇచ్చిన ఏ అధికారి కూడా మొర ఆలకించలేదు అని తమరు ఇప్పటికైనా మా మాజీ సైనికుల స్థలం కేటాయించే మా కాలనీకి తమ పేరు శ్రీ మతి పల్లె సింధూర రెడ్డి కాలనీ గా పెట్టుకొని కృతజ్ఞతలు తెలుపుతామని తెలియజేశారు ప్రస్తుతం శ్రీ సత్య సాయి జిల్లాలో సెంట్రల్ ఆర్మ్ పోలీస్ ఫోర్స్ సభ్యులు సుమారు 200 కు పైనే కుటుంబాలను నివసించుటకు అనుకూలంగా చేయాలని తెలియజేశామని మాజీ సైనికులు తెలియజేశారు మాపై దయవుంచి సత్యసాయి జిల్లాలో అసోసియేషన్ కార్యాలయం కి మరియు ఇంటి స్థలాలు కేటాయించాలని విన్నవించారు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మరియు మాజీ మంత్రి పల్లె స్థలాలు అనుకూలమైన స్థలాన్ని కేటాయిస్తామని తెలియజేశారని సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ గంగాధరం నారాయణస్వామి రత్నం వెంకటేశులు హరి తదితరులు పాల్గొన్నారు.

## కునుకు తీసి లేచేలోగా 66 గొర్రెలు మాయం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో చలి తీవ్రత ఎక్కువ కావడంతో ఇంట్లో నిదురించి తెల్లవారుజామున లేచి గమనించగా మందలోని 66 గొర్రెలు కనిపించకుండా పోయాయని గొర్రెల కాపరులు వాపోయారు. బాధితుల కథనం ఇలా ఉంది.. మండల పరిధిలోని దొరిగల్లు గ్రామానికి చెందిన నారాయణ, ప్రసాద్ సోదరులు. గొర్రెల పెంపకం ద్వారా జీవనం సాగిస్తున్నారు. ఇంటి ఆవరణలో గురువారం సాయంకాలం తమ 70 గొర్రెలు మందగా ఉంచి ఒంటి గంట వరకు కాపలాగా ఉండి, ఒంటి గంట సమయంలో చలి తీవ్రత పెరగడం, నిద్రరావడంతో ఇంటిలోనికి వెళ్లి నిద్రించడం జరిగిందన్నారు. యధా ప్రకారం తెల్లవారుజామున మందను గమనించగా సుమారు నాలుగు లక్షల రూపాయలు విలువ చేసి 66 గొర్రెలు కనిపించకపోవడంతో ఆందోళన చెంది చుట్టుపక్కల వెతకడం జరిగిందన్నారు. అనేక సంవత్సరాలుగా కష్టించి గొర్రెలను మేపుకుంటూ 70 గొర్రెల మందను తయారు చేసుకోగా నిమిషాల వ్యవధిలో చెడి చప్పుడు కాకుండా గుర్తు తెలియని వ్యక్తులు తమ జీవనాధారమైన గొర్రెలను ఎత్తుకు వెళ్లారని అన్నారు. సర్వం కోల్పోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**సోమందేపల్లి ,మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలోని సప్తగిరి కాలనీ నందు నిర్మాణం కానున్న సిమెంట్ రోడ్డు పనులకు నాయకులు భూమి పూజ నిర్వహించారు. రాష్ట్ర సవితమ్మ, హిందూపూర్ పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న సీసీ రోడ్డుకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండ ల కన్వీనర్ వెంకటే శులు, మాజీ మండల కన్వీనర్ సిద్ధ లింగప్ప, మండల ప్రధాన కార్యదర్శి శివ శంకర్ యాదవ్, మండల బిసి సెల్ అధ్యక్షుడు శివప్ప, టౌన్ అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు రమణ, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిలేటి, రమేష్, బూత్ కన్వీనర్ మంజునాథ్ యాదవ్, బాబు, లోకేంద్ర, వెంకటేశులు, మైలార్ యాదవ్, ఆది, దన, సోము ,శంకర, చిరంజీవి, ఉమా భాస్కర్, తేజ, లోకేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కనకదాసు ఉత్సవాలను జయప్రదం చేయండి

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** కురబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు 538వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని పెనుగొండ పట్టణంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు, వారి అల్లుడు శశిభూషణ్ పటేల్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. హిందూపురం రూరల్ మండలంలోని మోతిగా పల్లి గ్రామంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా ఈనెల 14న నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## పల్స్ పోలియో పై అవగాహన



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన సమావేశం నిర్వహించారు. డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో వాలంటీర్లకు పోలియో నిర్మూలన ప్రాముఖ్యతపై సూచనలు అందించారు.ఈ నెల 21వ తేదీ ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ రెండు చుక్కలు పోలియో మందు తప్పనిసరిగా ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రతి ఏడాది సమగ్రంగా పోలియో చుక్కలు వేయడం ద్వారా దేశవ్యాప్తంగా పోలియో నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రజలు, వాలంటీర్లు చురుకుగా పాల్గొని ప్రతి ఇంట్లో ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించేందుకు ముందుకు రావాలని డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటరమణ, సూర్య నారాయణ రెడ్డి, మునల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి

**పెనుకొండ,మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణం తోపాటు గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు, కొత్త వ్యక్తులు సంచరిస్తుంటే తమకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు. ఎవరు లేని ఇళ్ల వద్ద దోపిడి దొంగ తనాలు జరుగుతుంటాయని ముందు జాగ్రత్త చర్యగా కొత్త వ్యక్తులు సంచారం తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెనుగొండ పోలీసులు కోరారు.

## ఏపీ ఎన్జీవో నూతన తాలూకా కార్యవర్గం ఎన్నిక



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎన్జీవో హోం నందు శుక్రవారం కదిరి తాలూకా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారిగా పి. శంకర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ్, పుట్టపర్తి చైర్మన్ లింగ రామ్మోహన్, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, అనంతపురం జిల్లా ఎన్జీవో సిటీ కార్యదర్శి శ్రీధర్, పుట్టపర్తి తాలూకా అధ్యక్షుడు దేవేందర్ తదితరులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు ఒక్కో పోస్టుకు ఒక్కొక్కరే దరఖాస్తు చేసుకోవడం వల్ల ఏకగ్రీవంగా కమిటీ ఎన్నుకోబ డింది. తాలూకా అధ్యక్షుడిగా వేణుగోపాల్ రెడ్డి, కార్యదర్శిగా రవిశంకర్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, మహబూబాషా, రమేష్ బాబు, శ్రీనివాసు లు, హేమలత, జాయింట్ కార్యదర్శిగా నిహారిక, ఇందిరా, చంద్రశేఖర్, రం గాచారి, శశిధర్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా రాఘవను ఎన్నుకోవడం జరిగిం ది.అనంతరం ముఖ్య అతిథులు తాలూకా కమిటీని ఘనంగా సన్మానించారు.

## 18న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను పిపిపి పద్ధతిలో ప్రైవేటీ కరణను చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 18న నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు తెలిపారు. సోమందేపల్లి మండలంలోని సిపిఐ నాయకులు ప్రజలు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకు లు పిలుపు నిచ్చారు.

## సోమందేపల్లి లో సిసి రోడ్డు డ్రైనేజీ పనులు పరిశీలన

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలోని పలు కాలనీలలో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ పనులను హిందూపురం పార్లమెంట్ టిడిపి కార్యదర్శి నీరు గంటి చంద్రశేఖర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సాయి నగర్ ఎస్సీ కాలనీ జేజేఆర్ కాలనీలకు వెళ్లడానికి నూతనంగా డ్రైనేజీలపై కల్వర్టుల నిర్మాణ పనులు చేస్తున్నామన్నారు. అలాగే అభివృద్ధి చేయమని నాన్నకు తప్పకుండా పనులు పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్కు సూచించారు.

## త్వరలో ఎన్హెచ్ 44 విస్తరణ పనులు ప్రారంభం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి 44 విస్తరణ పనుల్లో భాగంగా కర్నూలు నుండి కర్ణాటక సరిహద్దులోని కోడికొండ చెక్పోస్ట్ వరకు 26 1 కిలోమీటర్ల మేర ప్రస్తుతం నాలుగు లైన్ల ఉన్న రహదారిని ఆర్లైన్లకు విస్తరించ డానికి డిపిఆర్ ఖరారు అయింది. పెనుగొండ మీదుగా వెళ్లే ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కొత్తగా 24 పై ఓవర్లు నిర్మించినట్లు సమాచారం. రహదారి విస్తరణకు భూసేకరణ చేపట్టిన సమయంలోనే ఆరు లైన్లకు అనుకూలంగా భూసేకరణ సేకరించిన వల్ల ప్రస్తుతం భూసేకరణ అవసరం ఉండదని నేషనల్ హైవే అధికారులు పేర్కొంటున్నారు.

## రెండు రోజుల పాటు తాగునీటి సరఫరా నిలిపివేత

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** కదిరి పట్టణానికి పార్నపల్లి చిత్రావతి రిజర్వాయర్ ద్వారా వస్తున్న తాగునీరు ఈనెల 13, 14 తేదీల్లో సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ముదిగుబ్బ మండలం వరిగల్లు పంప్ హౌస్ వద్ద 500 ఎంఎం డీజే మరమ్మత్తులకు గురైందని, మరమ్మతులు చేపట్టడానికి రెండు రోజుల పాటు తాగునీటి సరఫరాను నిలిపి వేయడం జరుగుతోందని పట్టణ ప్రజలు సహకరించి, నీటిని వృధా చేసుకోవద్దని కోరారు.

## చీటింగ్ కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్టు

### ఎస్సై మల్లికార్జున రెడ్డి





**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ఈనెల తొమ్మిదవ తేదీన మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో బంగారు ఆభరణాలలో లక్కతో కలిపి తూకం ఎక్కువగా చూపించి బ్యాంకులో తాకట్టు పెట్టి ఎక్కువ మొత్తంలో లోన్ తీసుకొని మోసం చేసిన విషయంలో నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు తెలిపారు. బ్యాంక్ మేనేజర్ ఏసుదాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై తెలిపారు. ఇందులో దబురువారిపల్లికి చెందిన అంధే జయప్ప, కర్ణాటక రాష్ట్రం యలహంకకు చెందిన ముస్తాక్ భాష, చంగలరాయప్ప, రఘుకుమార్ లను శుక్రవారం సాయంత్రం పూడిసి మండలం మహమ్మదాబాద్ క్రాస్ వద్ద అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. నిందితుల వద్ద నుండి టయోటా ఫార్చునర్ కారును స్వాధీనం చేసుకుందామని తెలిపారు. ఓడిసి ఎస్బిఐ బ్యాంకులో ఒక బంగారం వడ్డానం బరువు 251. 99 7, ఒక బంగారు లక్ష్మీ డాలర్ లాంగ్ చైన్ బరువు 256.170, బంగారు వడ్డానం దాని బరువు 281.333, పెద్దమనుషుల సమక్షంలో స్వాధీనం లోనికి తీసుకోవడమైనదన్నారు. ముద్దాయిలను అరెస్ట్ చేయడంలో పాల్గొన్న హెడ్ కానిస్టేబుళ్లు వెంకటేష్ ,రమేష్ నాయక్, కానిస్టేబుల్ లోకేష్, గోవర్ధన్ లను ఎస్సైతో పాటు పుట్ట పర్తి డిఎస్పి విజయ్ కుమార్ అభినందించారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేసిన సాయి భక్తులు




**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మండలం గోపేపల్లి ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం శ్రీ భగవాన్ సత్య సాయి బాబా భక్తురాలు, పోలాండ్ దేశస్థురాలు క్రిస్టోని యా వారి మిత్ర బృందం విద్యార్థులకు దుస్తులు, దుప్పట్లు, పెన్నులు, స్వీట్స్ పంపిణీ చేశారు. అలాగే గోపేపల్లి గ్రామస్తులకు చీరలు, దుప్పట్లు, సత్య సాయి బాబా చిత్రప టాలను బహుకరించారు. గోపేపల్లి గ్రామానికి చెందిన మహిళ కానిస్టేబుల్ నారాయణమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు క్రిస్టియన్ వారి మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఓబుళపతి, ఉపా ధ్యాయులు ఆనంద్, వెంకట్రామిరెడ్డి, చిట్టిబాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 886వ రోజు ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ నిర్వహణ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ పట్టణంలో నిరుపేదలకు ఆకలిని తీర్చడానికి రూ 5 రూపాయలకే రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేశారు. శుక్రవారంతో అన్నాకంటే నిర్వహణ 886వ రోజుకు చేరుకొందని నిర్వాహకులు తెలిపారు. మంత్రి సవితమ్మ పేదల ఆకలి తీర్చడానికి గత 886 రోజులుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నారని తెలిపారు. దీంతో పెనుగొండ పట్టణంలోని నిరుపేదల ఆకలి తీర్చి వారి మనుషులను మంత్రి చురగొంటు న్నారని పలువురు కితాబించారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆందోళన

**బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కార్మికురాలు**
**ఉధృతం అవుతున్న కార్మికుల నిరసన కార్యక్రమం**
**నిప్పు రాజేసిన దుస్తుల పంపిణీ కార్యక్రమం**
**చోద్యం చూస్తున్న నూతన కాంట్రాక్టర్**




**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికుల నిరసన కార్యక్రమం ఆందోళనకరంగా మారింది. శానిటేషన్ కాంట్రాక్టర్ మొండి వైఖరితో తీవ్రమణస్థాపం చెందిన కార్మికులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ అంశం జిల్లాలో పెద్ద ఎత్తున సంచలనంగా మారింది. శుక్రవారం సాయంత్రం నూతన కాంట్రాక్టర్ ఏజెన్సీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు దుస్తులను అందించారు. ఇందులో భాగంగా పద్మావతి అనే మహిళ కార్మికురాలికి దుస్తులను అందించలేదు. ఆమెకు 51 సంవత్సరాల వయస్సు ఉందని దీంతో ఆమె శానిటేషన్ వర్కర్ గా అనర్హురాలని ప్రకటించి ఆమెను విధుల నుంచి తొలగిస్తున్నట్లుగా నిర్ధారించారు. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన కార్మికురాలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని పీడియాట్రిక్ వార్డు పైన ఉన్న మేడపై ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో ఆమె ఒక్కసారిగా పైనుంచి దూకేందుకు ప్రయత్నించగా గమనించిన తోటి కార్మికులు సెక్యూరిటీ సిబ్బంది ఆమెను అడ్డుకున్నారు. దీంతో ఆమె ఒక్కసారిగా కళ్ళు తిరిగి కింద పడిపోయింది. అనంతరం ఆమెను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారి కార్యాలయానికి తరలించారు. ఆమె ఒక్కసారిగా కళ్ళు తిరిగి పడిపోవడంతో ఆమెను అత్యవసర వైద్య విభాగానికి తరలించి వైద్య సేవలను అందించారు.

**కార్మికుల ప్రాణాలు తీస్తారా..**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఏళ్ల తరబడి శానిటేషన్ వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతారా అంటూ తీవ్రస్థాయిలో కుల సంఘాల నేతలు కార్మిక సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గత కొద్ది రోజుల నుంచి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్మికులు నూతన కాంట్రాక్టర్ మధ్య పెద్ద ఎత్తున వార్ కొనసాగుతోంది. పొట్ట కూటి కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తూ వారిని విధుల నుంచి తొలగించాలనే కుట్రలు చేస్తున్నారని దీంతో కార్మికులు తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నారని దీనికి నైతిక బాధ్యతను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చెందిన ఉన్నతాధికారులు సంబంధిత కాంట్రాక్టర్ బాధ్యత వహించాలని వారు మండిపడ్డారు. కార్మికులకు ఏమైనా జరిగితే తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆసుపత్రిలో జరుగుతున్న ఇలాంటి వ్యవహారంలో ఉన్నతాధికారులు చొరవ చూపాలని లేకపోతే ఆసుపత్రి ఎదుట ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**దాదాపు 1000 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు .**
**బాధితులకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ .**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ ఉరగాద్రి శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ చైర్మన్ కొత్త శరత్ తన తండ్రి స్వర్గీయ కొత్త శ్రీనివాసులు రెండో వర్ధంతిని పురస్కరించుకొని భార్గవి అర్జున్ ప్లాస్టిక్ సర్జరీ, ఈ ఎన్ టి కేంద్రం, కిమ్స్ సవేరా ఆసుపత్రి వారి సౌజన్యంతో సమైరా పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి బాధితుల నుంచి అనుహస్పందన లభించింది. శుక్రవారం ఆలయ చైర్మన్ కొత్త శరత్ పట్టణములోని స్థానిక ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యంగా వైద్య శిబిరానికి ఓపి వెయ్యి మంది హాజరు కాగా ఇందులో కార్డియాలజిస్ట్ నిపుణులు డాక్టర్ మేఘన 100 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు . గైనకాలజీ కు సంబంధించి వివిధ సమస్యలతో వచ్చిన 150 మంది మహిళలకు వైద్య సేవలు అందించారు. మిగతా విభాగాలకు సంబంధించి కంటి,, ఈ ఎన్ టి, జనరల్ మెడిసిన్ కు సంబంధించి 750 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు . వైద్యులు వారికి అవసరమైన మందులను సూచించగా వాటిని సమీరా పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఉరగాద్రి చౌడేశ్వరి దేవి ఆలయ చైర్మన్ కొత్త శరత్ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన బాధితులను పలకరించి, వారికి కావలసిన పరీక్షలను సక్రమంగా నిర్వహించాలని వైద్యులకు తెలిపారు. వైద్య శిబిరంలో గైనకాలజీ విభాగం డాక్టర్ కుముద, కార్డియాలజీ నిపుణులు డాక్టర్ మేఘన, ఆప్తామిలిక్ నిపుణులు డాక్టర్ లహరి, దంత వైద్యురాలు డాక్టర్ బాంధవి, చిన్నపిల్లల నిపుణులు డాక్టర్ జయ శ్రీనివాస్, ఈ ఎన్ టి నిపుణులు నిపుణులు డాక్టర్ అర్జున్, యూరాలజీ నిపుణులు డాక్టర్ రంగస్వామి రోగులకు పలు రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు నిర్వాహకులు ఉచితంగా బ్రెడ్ పంపిణీ చేశారు. ప్రస్తుతం జబ్బులకు వైద్య పరీక్షలు చేయించుకోవాలంటే కనీసం రూ 2 వేల దాకా ఖర్చులు భరించాల్సి ఉంటుందని, సమైరా పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో ఉరగాద్రి చౌడేశ్వరి దేవి ఆలయ చైర్మన్ కొత్త శరత్ ఉచిత మెగా వైద్య శిబిరం పేరుతో వైద్య పరీక్షలు నిర్వహించడం ఎంతో సంతృప్తి ఇచ్చిందని, వారికి ధన్యవాదములు తెలుపుతున్నట్లు బాధితులు చెప్పారు .

## మిడ్ పెన్నార్ డ్యామ్‌కు మరమ్మతులు



తాడిపత్రి, మేజర్ న్యూస్:మిడ్ పెన్నారు డ్యామ్ వద్ద గత మూడు రోజుల నుండి నార్త్ కెనాల్ గేట్ పనిచేయడం లేదు. నీటి ప్రవాహన్ని పెంచడంలో భాగంగా అధికారులు పరిశీలించగా ఆ గేట్ కి సంబంధించిన రోప్ తెగి పోయింది. ఈ సమస్యపై ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రోప్ మరియు సంబంధిత సామగ్రిని హైదరాబాద్ నుంచి ప్రత్యేక వాహనంలో మిడ్ పెన్నార్ డ్యాం వద్దకు చేర్చారు. నీటిలో సుమారు 90 అడుగుల లోతులో పనిచేయడానికి కర్ణాటక లోని భద్ర డ్యామ్ నుంచి శుక్రవారం ప్రత్యేక డైవర్ మరియు నిపుణుల బృందాన్ని పిలిపించి మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయించారు. దీని కారణంగా యాడికి, వడుగూరు మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రబి సీజన్ వేరుశనగ పంపిణీ – ఏవో



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలంలోని రైతులకు రబి సీజన్ కు గాను వేరుశనగ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ కార్యక్రమం మొదలు చేశారు. విత్తనం కావలసిన రైతులు స్థానిక రైతు సేవ కేంద్రంను సంప్రదించి పేర్ల నమోదు చేసుకొని విత్తనాలు పొందవలెనని మండల ఏవో మహేష్ తెలియజేశారు. మండలానికి కె-6 500 క్వింటాల్, టీసీజీఎస్-100 క్వింటాళ్ల విత్తనం కేటాయించారు ఒక క్వింటాలు ధర రూ.9200లు కాగా 40 శాతం సబ్సిడీతో రైతు వాటా రూ.5520లు క్వింటాలు. విస్తీర్ణమును బట్టి అర ఎకరంలోపు ఉన్న రైతులకు ఒక బస్తా, అర ఏకరం నుంచి ఎకరా ఉన్నవారికి రెండు బస్తాలు, ఎకరం పైన విస్తీర్ణం ఉన్న రైతులకు మూడు బస్తాలు ప్రభుత్వం ఇవ్వనుంది. కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ దండా వెంకటేశులు, మాజీ సర్పంచ్ శ్రీరాములు, మల్లేశ్వరి, ఆలయ ధర్మకర్త హనుమంతరాయుడు, మండల కన్వీనర్ శివన్న, మార్కెట్ యార్డ్ విభాగ అధ్యక్షుడు బాగేపల్లి రాజా,గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజుల మారుతి, రైస్ గోడౌన్ అధ్యక్షుడు హమాలి విజయ్, నాయకులు మరియు రైతులు, సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** -దివ్యాంగులకు స్పెషల్ గ్రీవెన్స్, సర్టిఫికెట్ రీ-వెరిఫికేషన్, బ్రెయిలీ శిక్షణ, యుడిఐడి కార్డులు అందరికీ చేరేలా శాఖలు, సంఘాలు సమన్వయంతో పనిచేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం - 2025 ను జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని సాయి ఆరామం నందు నిర్వహించారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ గడుపుటీ నారాయణస్వామి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్లింకో ద్వారా ఇంకా పరికరాలు అందని వారికి, ప్రత్యేకంగా సిఎస్ఆర్ నిధుల ద్వారా పరికరాలు అందించే చర్యలు తీసుకుంటామన్నారు. పుట్టపర్తిలో ఖాళీగా ఉన్న అనుకూల ప్రభుత్వ భవనం లభిస్తే దానికి మరమ్మతులు చేసి కమ్యూనిటీ భవనంగా అందజేస్తామని చెప్పారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ర్యాంపులు, లిఫ్టులు ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయన్నారు.పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యాంగులకు పెన్షన్‌ను రూ.3,000 నుండి రూ.6,000కు పెంచడం దేశంలోనే మొదటిసారి కూటమి ప్రభుత్వం చేపట్టిన కీలక నిర్ణయమన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న దివ్యాంగుల విజయాలను ప్రశంసించారు. విభిన్న ప్రతిభా వంతుల కార్పొరేషన్ చైర్మన్ గడుపుటి నారాయణస్వామి మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో దివ్యాంగ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతున్నామని, అమరావతిలో ప్రత్యేక దివ్యాంగ భవన్ ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపారన్నారు. నియోజకవర్గానికి 10 చొప్పున మూడు చక్రాల స్కూటర్లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి దివ్యాంగులకు ఏడు ముఖ్య వరాలను ప్రకటించారని, ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ దివ్యాంగుల గౌరవం, సంక్షేమాన్ని ప్రథమ కర్తవ్యంగా భావిస్తుందన్నారు.దివ్యాంగుల ఆటల పోటీల్లో విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లును ముఖ్య అతిథులు ప్రదానం చేశారు.

కార్మికుల వేధింపులపై ఉన్న శ్రద్ధ..

# పారిశుద్ధ్యం పై లేదు...

## శానిటేషన్ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న దౌర్భాగ్యమైన పరిస్థితికి ఇదే నిదర్శనం.. కార్మికులపై చేస్తున్న వేధింపులపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న పారిశుద్ధ్యం పై ఏమాత్రం లేదని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ చూసిన అపరిశుభ్రత దర్శనమిస్తోంది. కనీసం ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం పై చొరవ చూపాల్సిన అధికార యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణం పూర్తిగా చెత్తమయంగా మారుతుంది. ఎందుకు ప్రధాన కారణం సంబంధిత శానిటేషన్ కాంట్రాక్టర్ పారిశుద్ధ్యం పై శ్రద్ధ చూపకుండా కేవలం గతంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను తొలగించి నూతన కార్మికులను తీసుకోవడం ద్వారా లక్షలకు లక్షలు పోగేసుకోవాలనే దురుద్దేశంతో ఇలాంటి వ్యవహారానికి తెరలేపారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా తగిన చొరవ చూపి ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

అఖిల భారత మేయర్ల సదస్సుకు

# అనంత మేయర్ వసీం

## ఈనెల 13,14 తేదీల్లో సూరత్ లో సమావేశం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అఖిల భారత మేయర్ల సదస్సుకు అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం హాజరుకానున్నారు. ఈ మేరకు అనంతపురం నగర మేయర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ లో 116వ కార్యనిర్వాహక కమిటీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి హాజరు కావాలంటూ మేయర్ కు ఆహ్వానము అందింది. సమావేశంలో వివిధ నగరాలకు సంబంధించిన మేయర్లు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా అఖిల భారత మేయర్ల కార్యనిర్వాహక కమిటీ సభ్యులను ఎంపిక చేసుకుంటున్నారు. రాబోవు రోజుల్లో దేశంలోని ఆయా కార్పొరేషన్లలో మేయర్లకు సంబంధించిన అంశాలు, కార్పొరేషన్ల అభివృద్ధికి మేయర్లు తీసుకునే కొత్త విషయాలకు సంబంధించి చర్చిస్తారు. ఈ సమావేశంలో పాల్గొనడానికి అనంతపురం మేయర్ వసీం శుక్రవారం వెళ్లారని మేయర్ కార్యాలయం ప్రకటనలో తెలిపింది.

## మహిళా సంఘాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోవాలి: ఏపిఎం అనిత దేవి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని చైతన్య మండల సమాఖ్య కార్యాలయంలో ఈసీ సభ్యులకు 4 రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈసీ సభ్యులు సిబ్బంది సహకారం తో సంఘం లో చేరినప్పటి నుండి ఇప్పటి వరకు ఏ విధంగా లబ్ది పొందినారు. వారి కున్న లక్ష్యం సాధించడం లో ఎదురవుతున్న ఆటంకాలు, అడ్డంకులు గుర్తించి వాటిని అధిరోహించడానికి రాబోయే ఐదు సంవత్సరాల లో గ్రామైక్య సంఘాల లో చేపట్టబోయే జీవనోపాదులు, వ్యవసాయం, పాడి, విద్యా,శిక్షనలు, ఆరోగ్యం, పరిశుభ్రత మొదలగు అంశాల పైన ఎలా ముందుకెళ్ళాలనే ఆలోచన తో భవిష్యత్ లో ఏ విధంగా అభివృద్ధి చెందాలనే విధంగా ప్రణాళికలు తయారు చేసుకొవడం జరిగింది. ఈ కార్యక్రమం లో యం స్ ఈసీ,ఏపీఎం అనిత దేవి ఎల్సీ సీసీ,యం స్ ఏ లు పాల్గొన్నారు.







ఓటిపిఆర్ఐలో అట్టహాసంగా

# ఫ్రెషర్స్ డే వేడుకలు

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఎన్టీయూఏ వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు**

**ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనుబంధ తైల సాంకేతిక, ఔషధ పరిశోధనా సంస్థ వారు శుక్రవారం కళాశాలలో కొత్తగా ప్రవేశం పొందిన 2025 బ్యాచ్ బి. ఫార్మసీ, ఫార్మా.డి విద్యార్థులకు స్వాగతం పలుకుతూ.. ఫ్రెషర్స్ డే వేడుకలను సంస్థ సంచాలకులు ఆచార్య జీవి సుబ్బారెడ్డి నేతృత్వంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన రావు, గౌరవ అతిథిగా ఓటిపిఆర్ఐ సంస్థ సంచాలకులు ఆచార్య జి.వీ సుబ్బారెడ్డి విచ్చేసి వేడుకల ప్రారంభ శుభ సూచకంగా జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శనరావు మాట్లాడుతూ.. జేఎన్టీయూఏ ఓటిపిఆర్ఐ సంస్థ చారిత్రాత్మకంగా ఎంతో విశిష్టమైనదని, ఈ కళాశాలలో ప్రవేశం పొందడం ఎంతో ఆనందదాయకమని, ఈ అవకాశాన్ని నూతన విద్యార్థులందరూ ఎంతో చక్కగా ఉపయోగించుకుంటూ విస్తృతమైన అన్ని నైపుణ్యాలను అలవర్చుకొని, మంచి పరిశోధనలు చేస్తూ పేరెన్నిక గన్న జర్నల్స్ లో ప్రచురణలు చేయాలని మంచి పేటెంట్లు సాధించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. కళాశాల జీవితం అనేది ప్రతి ఒక్క విద్యార్థి దశలో ఎంతో అపురూపమైనదని, ఈ దశలో విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో మెలుగుతూ వృత్తిపరమైన, అనేక వ్యక్తిగత నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఒక ముఖ్యప్రకటన చేస్తూ త్వరలో కళాశాలకు అధునాతన తరగతి గదులు ప్రయోగశాలలు పరిపాలనా భవనము, విద్యార్థిని విద్యార్థులకు హాస్టల్ సౌకర్యము అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. అంతే కాకుండా సంస్థకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పరచడంలో విస్తృత తోడ్పాటు అందిస్తామని తెలిపారు. కావున సంస్థ సిబ్బంది అంతా ఈ అవకాశాలు ఉపయోగించుకుని పురోభివృద్ధి చెందాలని కోరారు.తదనంతరం సంస్థ సంచాలకులు ఆచార్య జి.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతి గదిలో బోధించే అంశాల అధ్యయనమే కాకుండా వివిధ రకాల కోర్సులను ఆన్లైన్ ద్వారా నేర్చుకుంటూ తమ ఉద్యోగ జీవితాలకు బలమైన పునాదులు నిర్మించుకోవాలని కోరారు. అంతేకాకుండా విద్యార్థులు అందరూ కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న స్వయం, ఎన్పీటెల్ కోర్సుల లో రిజిస్ట్రేషన్ చేసుకొని , తదనంతరం వారు నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తమ ఉద్యోగ అవకాశాలు మరింతగా మెరుగుపరచుకోవాలని కోరారు. ప్రిన్సిపల్ డాక్టర్ సి గోపీనాథ్ మాట్లాడుతూ.. విద్యార్థులు కాలాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకొని, తమ జీవితంలో ఎటువంటి ఒడిదుడుకులైనా ఎదుర్కొనే సామర్థ్యాన్ని కలిగి ఉండాలని కోరారు. అనంతరం ఉపకులపతి వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ ఫ్రెషర్స్ డే వేడుకల సందర్భంగా ఓటిపిఆర్ఐ సంచాలకులు ప్రిన్సిపల్, డిప్యూటీ రిజిస్ట్రార్ బి దుర్గాప్రసాద్ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన రావు ని ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

## చిలమత్తూరు మండలంలో నేడు విద్యుత్ అంతరాయం

**చిలమత్తూరు మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ అసిస్టెంట్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు అన్ని 33/11 కేవీ సబ్ స్టేషన్ ల లోని అన్ని 11 కే వి ఫీడర్ల పరిధిలో అత్యవసర మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.కావున చిలమత్తూరు మండల రైతు సోదరులు, పరిశ్రమల విద్యుత్ వినియోగదారులు ఏపీఎస్పీడీసీఎల్ సంస్థ కు సహకరించాలని మండల విద్యుత్ అధికారి( 9440813299) కోరారు.

## చదువుతోనే బంగారు భవిష్యత్తుకు బాటలు

**- యువత మేలుకో.. చెడు వ్యసనాల జోలికి వెళ్లొద్దు**

**- ఎమ్మార్పీఎస్ నాయకులు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నేటి యువత, విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా, చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా .. చదువుకోవడం ద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్, జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ పిలుపునిచ్చారు. యువత బంగారు భవిష్యత్తు కోసం జిల్లా ఎస్పీ సందేశంలో భాగంగా మంచి సమసమాజ స్థాపనకు తమ వంతు ప్రచారం చేస్తామని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నగరంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం దాస్ , హరి గోపాల్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చదువుతోనే విజ్ఞానం, సత్ప్రవర్తన సాధ్యమని ఆనాడే చెప్పారని, నేటి యువత ఆచరించాలని సూచించారు. యువత సన్మార్గంలో పయనించడానికి, చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా మంచి ప్రవర్తన కలిగి ఉండడానికి పోలీస్ శాఖతో పాటు ఎమ్మార్పీఎస్ తమ వంతు బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డబ్బాల శ్రీరాములు, గంగరాజు, సూరి, సీఎం నరసింహులు, జెసి శేఖర్, శివ, రెడ్డప్ప, పెద్దన్న, ఎమ్మెస్ ఎఫ్ శివ, చిరంజీవి, రాము, జయప్ప, చిన్న, మహిళా నాయకురాలు నాగమ్మ, ఓబులమ్మ, శాంతి, పద్మావతి, స్వతంత్ర కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సిసి క్యాడేట్లకు క్యారం బోర్డును అందజేసిన ప్రగతి యూత్ అసోసియేషన్



**అనంతపురం రూరల్ మెజర్ న్యూస్ :** నగరం లోని ఎస్ ఎస్ బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్ సిసి క్యాడెట్లకు క్యారమ్ బోర్డును ప్రగతి పతం యూత్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం విరాళంగా అందజేశారు. ఎన్ సిసి క్యాడేట్లు అంకిత భావంతో చురుకుగా ఎన్నో సేవా కార్యక్రమాలు పాల్గొంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు బి. జీవన్, కుమార్, కె. మారుతి, బి. అమ్రేష్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్సరిత, కార్యదర్శి డాక్టర్ నిర్మల్లమ, ఎన్సిసి అధికారి డాక్టర్ ఎం.మురళి, ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## మహిళల సంపాదన మెరుగుపరచడమే ప్రభుత్వ ధ్యేయం : ఏటీఎం గోవిందప్ప




**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** మహిళల అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని మహిళ మణులను లక్షాధికారిగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని రాయదుర్గం ఏపిఎం గోవిందప్ప పేర్కొన్నారు రాయదుర్గం పట్టణంలో మండల సమైక్య భవనంలో శుక్రవారం టి ఓటీ ఆన్ విజన్ బిల్డింగ్ అనే కార్యక్రమంలో భాగంగా నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి సంఘాల ద్వారా నిధులను చేకూర్చే మహిళలు మంచి స్థాయికి ఎదగాలని దేశంతో రాష్ట్ర ప్రభుత్వం శ్రమిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న మొత్తాన్ని తమ అభివృద్ధికి వెచ్చించి తాము తమ కుటుంబం బాగుపడేలా కృషి చేయాలని ఆయన మహిళలకు సలహాలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో మండల సమైక్య లీటర్లు సీసీలు అన్ని గ్రామాల లీడర్లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోవాలి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** గత రెండేళ్ల క్రితం కూటమి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన మాట వెంటనే నిలబెట్టుకోవాలని సిపిఎం ,సిఐటియు, అంగన్వాడి యూనియన్ నాయకులు పేర్కొన్నారు. వారు అంగన్వాడి సమస్యలపై జిల్లా కలెక్టరేట్ ముట్టడి, ధర్నా కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది అంగన్వాడీ కార్యకర్తలు పుట్టపర్తి గణేష్ కూడలికి చేరుకున్నారు అక్కడి నుండి కలెక్టరేట్కు ర్యాలీగా వెళ్లాలని నిర్ణయించుకోగా వారిని పుట్టపర్తి పోలీసులు గణేష్ కూడలి వద్దనే అడ్డుకొని కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లడానికి అనుమతులు లేవని మీరు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చౌక్ వద్ద నిరసన, ధర్నా నిర్వహించుకోవచ్చునని తెలపడంతో కొంతసేపు పోలీసులకు సిపిఎం, సిఐటియు, అంగన్వాడీ యూనియన్ నాయకులకు మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం గణేష్ కూడలి నుండి అంగన్వాడీ కార్యకర్తలు భారీ ర్యాలీతో ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఈ ర్యాలీలో కనీస వేతనం వెంటనే చెల్లించాలని, పోరాడుతాం పోరాడుతాం హక్కులు సాధించుకునేంతవరకు పోరాడుతాం , సిఐటియు జిందాబాద్ అనే నినాదాలతోఆర్డీవో కార్యాలయం చేరుకున్నారు. కార్యాలయం ముందు మూడు గంటల పాటు బైఠాయించి ధర్నా ,నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది పేద గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు ,అంగన్వాడీ వర్కర్లు మినీ వర్కర్లు ,హెల్పర్లు అనేక సేవలు అందిస్తున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, అంగన్వాడీ వేతనాలు పెంపు తదితర సమస్యలపై 2023, డిసెంబర్లో 42 రోజులు పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించామని సమ్మె ముగింపు సందర్భంగా 2024 జులైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కరిస్తామని కూటమి నాయకులు తెలిపారని, అక్కడ జరిగే ధర్నా కార్యక్రమానికి అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం నాయకులు వచ్చి మద్దతు తెలిపి హామీ ఇచ్చిన మాట మరిచారని వాటిని వెంటనే అమలు చేయకపోతే సమ్మె ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం సిఐటియు కార్యదర్శి జి ఎల్ నరసింహులు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడి కార్యకర్తల జీతాలు పెంచాలని పనికి తగ్గ వేతనం అందజేస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలిపి అధికారంలోకి వచ్చే రాగానే ఆ మాట మార్చారని దానిని వెంటనే పరిష్కరించాలని కోరారు. 4687 మినీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవో ఇచ్చారని కానీ 1810 మినీ సెంటర్లను అర్హత లేవని పేరుతో మెయిన్ సెంటర్ గా మార్చలేదని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గైడ్లైన్స్



రూపొందించ లేదని సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని ,హెల్పర్ల ప్రమోషన్లు రాజకీయ జోక్యం వలన అర్హులకు ప్రమోషన్లు రావడం లేదని, కేంద్రాల నిర్వహణ కొరకు ఇచ్చిన మొబైల్ ఫోన్లు పని చేసినందువలన ఫేస్ యాప్, ఆన్లైన్ వర్క్ చేయడానికి అనేక ఇబ్బందులు పడుతున్నామని వాటన్నిటిని సమస్యలు పరిష్కరించాలని కోరారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఫిరంగి ఫణి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడానికి కూడా సామాన్య ఉద్యోగస్తులకు, ప్రజలు అనుమతులు ఇవ్వలేదని, పుట్టపర్తిలో ఎలాంటి పరిస్థితులు అలుముకున్నాయో ఒక్కసారి ఆలోచించాలని తెలిపారు.ఇక అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించడం ప్రశ్నార్థకమేనని, అందుకోసం ప్రతి ఒక్కరూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. శ్రామిక మహిళ సంగం దిల్షాద్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని లబ్ధిదారులకు ఇచ్చే పౌష్టికాహారం నాణ్యతను పెంచాలని మెనూ చార్జీలను వెంటనే పెంచాలని ఉచిత గ్యాస్ చేయాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయాలని, ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేయాలని కోరారు. అనంతరం యూనియన్ నాయకులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో సువర్ణ చేతికి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మీ డిమాండ్లన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సిఐటియు జిల్లా కార్యదర్శి జిఎల్ నరసింహులు ,జడ్పీ శ్రీనివాసులు ,శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు దిల్షాద్, లక్ష్మీనారాయణ, ప్రవీణ్ కుమార్ , సిఐటియు మండల నాయకులు పైపల్లి గంగాధర్, అంకే ముత్యాలు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వి శ్రీదేవి జిల్లా కార్యదర్శి జి ఎస్ శ్రీదేవి, ధర్మవరం నాయకురాలు చంద్రకళ, కదిరి రంగమ్మ ,బీబ్ జాన్ ,పుట్టపర్తి సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహావరణంలో నాలెడ్జ్ సెంటర్‌ను నిర్మించండి

**ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే కు వినతి పత్రం ద్వారా విన్నపం.**

**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్ :** ప్రపంచ జ్ఞాని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవరణంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను నిర్మించాలని కోరుతూ అందరివాడు ఉత్సవ సొసైటీ అధ్వర్యంలో శుక్రవారం రోజు స్థానిక టీడీపీ కార్యాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధ్యక్షతన జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమములో సింగిల్ విండో ప్రెసిడెంట్ ముష్టి కోవెల గ్రామానికి చెందిన వెట్టి నరసింహ లు అధ్వర్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి లో అందరివాడు ఉత్సవ సొసైటీ ఆద్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 10 కంచు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ యొక్క విగ్రహ ఆవరణంలో ఒక నాలెడ్జ్ సెంటర్, ఒక కమ్యూనిటీ భవనం, ఆవరణం చుట్టుప్రక్కల ప్రహరీ గోడ, అలాగే చెట్లను పెంచుకోవడానికి త్రాగునీటి బోర్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజా దర్బార్ కార్యక్రమములో వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కు ఇవ్వడం జరిగింది.ఇందుకు ఎమ్మెల్యే తెలుపుతూ ప్రస్తుతానికి ఎమ్మెల్యే నిధులు ఏమీ లేవని, హిందూపురం పార్లమెంట్ సభ్యులు అయిన పార్థ సారథి నీ కలవాలని నేను తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలియ చేశారు. ఈ కార్యక్రమములో అందరివాడు ఉత్సవ సొసైటీ కి చెందిన చెన్నేకొత్తపల్లి మండల సింగిల్ విండో అధ్యక్షుడు ముష్టికోవెల వెట్టి నరసింహులు,చెన్నేకొత్తపల్లి కి చెందిన రాచర్ల రామక్రిష్ణ, ఏ పి.శ్రీనివాసులు అలాగే దామాజిపల్లి గంగాధర, లు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు మార్జిన్ మనీ విడుదల చేయాలి

**ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనే జర్ ప్రహ్లాద రావు కి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండ ల సమితి నాయకులు వెళ్లి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలా నారాయణ స్వామి మాట్లాడుతూ... సోమందేపల్లి లోని చేనేత కార్మికులు వీవర్స్ ముద్ర లోన్ ఒక్కో చేనేత కార్మికుడు50,000 2023 వ సంవత్సరంలో తీసు కోవడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు నెలవారి కంతులు జమ చేస్తూ వస్తున్నారు, ప్రభుత్వం నుండి రావాల్సిన మార్జిన్ మనీ10, 000 రూపాయలు ఇంతవ రకు కార్మికుల వారి ఖాతాలకు జమ కావడం లేదు.ఒక నెల కంతు చెల్లించకపోతే ఇంటి వద్దకు వచ్చి నెలవారీ కంతు కట్టాలి అని అడిగే బ్యాంకు సిబ్బంది చేనేత కార్మికులకు రావాల్సిన మార్జిన్ మనీ విషయంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారో తెలియడం లేదు ఇప్పటికైనా బ్యాంక్ అధికారులు స్పందించి చేనేత కార్మికుల ఖాతాలకు జమ కావాల్సిన మార్జిన్ మనీ జమ అయ్యేలా చేసి చేనేత కార్మికులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి సోమందేపల్లి కెనరా బ్యాంక్ మేనేజర్ ని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల సమితి నాయకులు దేవాంగ వెంకటేశులు,బెస్త కిష్టప్ప, కుమ్మర కిష్టప్ప, సంజీవ,ఎస్ శ్రీరాములు, సాయి నగర్ కాసిం,ప్రభాకర్, సోము, ప్యాదిండి వెంకటేశులు పాల్గొన్నారు.

## అఖిల భారత క్రైస్తవ బళ్ళారి జిల్లా అధ్యక్షుల చేతులమీదుగా నిత్యావసర సరుకుల పంపిణీ

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** దేవుని కృపలో రాయదుర్గం పట్టణములో సెమి క్రిస్మస్ సంబరాలు పాస్టర్లు కు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఘనముగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అఖిల భారత క్రైస్తవ మహాసభ బళ్ళారి జిల్లా అధ్యక్షులు బేతేలు మినిస్ట్రీ ఫౌండర్ దైవజనులు నుంకేస్ డేవిడ్ మాట్లాడుతూ దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను దేవుని కుమారుడు ప్రభువైన యేసుక్రీస్తు తగ్గించుకొని పశువుల పాకలో జన్మించాడు యేసుక్రీస్తు పరిశుద్ధ జననము వలన లోకానికి శాంతి సమాధానము వచ్చిందని యేసుక్రీస్తు ప్రేమ దయ కల్గి ఉన్నాడు ఆ ప్రకారము మనమందరము కష్ట సమయములో ఆపద లో ఉన్నవారికి మనము జాలి దయ గుణములు కల్గి జీవించాలని వచ్చిన పాస్టర్లు కు మరియు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అఖిల భారత క్రైస్తవ మహా బళ్లారి జిల్లా అద్యక్షులు బేతేలు మినిస్ట్రీ ఫౌండర్ ప్రసంగీకులు నుంకేస్ డేవిడ్ వాక్య సందేశమును వివరించారు దేవుడు మనలను ఎంతగానో కాపాడి ఇంకను ఉజ్జీవము కలిగి దేవుని సేవలో సాగిపోవాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ జాన్



పాల్ జాన్సన్ డేవిడ్ తెలిపారు సెమి క్రిస్మస్ కేక్ కట్ చేసుకొని సంతోషము తోను సంబరాలు చేసుకున్నారు దేవుని దయలో వచ్చిన ప్రసంగీకులు చేతుల మీదుగా ముందస్తు క్రిస్మస్ నిత్యవసర వస్తువులు సేవకులకు మరియు ఇబ్బందులో ఉన్న వారికి పంపిణీ చేశారు దేవుని కృపలో బళ్లారి జిల్లా బేతేలు మినిస్ట్రీ ద్వారా పొందుకోవడము చాల సంతోషముగా ఉందని, దేవుని లో సేవకులు ఆనందించారు ఈ కార్యక్రమములో రాజు, సమూయేలు, చందు ,తిమోతి జయపాల్ ,డేవిడ్ పాల్ బళ్ళారి టీం దైవ సేవకులు శంకర్, వన్నూరు స్వామి అనేకులు పాల్గొన్నారు.

## గత పాలకవర్గ సభ్యుల నిర్వాకంతో రెండవసారి వాయిదా పడ్డ గొర్రెల కాపరుల సంఘం ఎన్నిక

**రికార్డులను మాయం చేసి ఎన్నికకు గైర్హాజరైన గత పాలకవర్గ సభ్యులు కొంతమంది సభ్యులు హాజరైనప్పటికీ ఎన్నికను వాయిదా వేసిన ఎన్నికల అధికారి మౌలాలి భాష**

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్నగణపయ్య స్వామి ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం పాలకవర్గం ఎన్నికలు రెండవసారి వాయిదా పడ్డాయి. ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన ఈ ఎన్నికలు కొంతమంది సభ్యుల నిర్వాకంతో వాయిదా పడ్డ విషయం తెలిసిందే. తిరిగిఈ ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టి శుక్రవారం నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేసింది. కానీ ఈసారి గత పాలక వర్గం నిర్వాకంతో రెండవసారి ఎన్నిక వాయిదా వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. శుక్రవారంఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల అధికారి డి.మౌలాలి భాష ఉదయం 10 గంటలకే ఆత్మకూరు గ్రామానికి చేరుకొని పాలకవర్గం ఎన్నిక నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. . ఎన్నిక నిర్వహించాలంటే



గత పాలకవర్గం వద్ద ఉన్న అడ్మిషన్ల రిజిస్టర్ మరియు మినిట్స్ రిజిస్టర్ ఎన్నికల అధికారికి సమర్పించాలి. కానీ గత పాలకవర్గం నిర్వాకం, నిర్లక్ష్యంతో ఈ రెండు రకాల రికార్డులనుఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేయకపోవడంతో పాటు ఎన్నికలకు హాజరు కాకపోవడంతో అధికారులు ఎన్నికను నిరవధికంగా వాయిదా వేశారు. ఎన్నిక వాయిదా వేయడంతో సంఘం సభ్యులు అసంతృప్తితో వెనుతిరిగి వెళ్లారు. గొర్రెల కాపరులసంఘం ఎన్నిక నిర్వహించినట్లయితే గొర్రెల కాపరులకు అనేక రకాల ఉపయోగాలు ఉంటాయని ఎన్నిక వాయిదా పడడం వల్ల ప్రభుత్వ పథకాలు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికనిర్వహణ కోసం ఎస్సై కృష్ణవేణి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణ పరిసర ప్రాంతాల్లో నేడు శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం జరుగుతున్నట్లు ఏఈ వీరాంజనేయరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా ఉ.9గం నుండి మ.1గం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని వినతి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాల ను ఏర్పాటు చేయాలని చౌడేశ్వరి ( నక్కల గుట్ట) కాలనీవాసులు సోమందేపల్లి మండల కేంద్రంలోని నక్కల గుట్ట వద్ద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. .ఈ సందర్భంగా కాలనీ వాసులు గోపాల్ యాదవ్ మాట్లా డుతూసోమందేపల్లి మేజర్ పంచాయ తీలోని నక్కలగుట్ట ప్రాంతంలో ప్రభుత్వం నిర్మించిన చౌడేశ్వరి కాలనీ నందు సుమారు 1200 కుటుం బాలునివాసమున్నాయి. వీరందరూ కష్టజీవులు పేదలు బీసీ,ఎస్టీ ,ఎస్సీ, బల హీన వర్గాల వారు. కాలనీలో నివాసం ఉన్న కుటుంబాల పిల్లలు ప్రభుత్వ ప్రాథమిక చదువుల కోసం సోమందేపల్లి గ్రామానికి సుమారు మూడు కిలోమీటర్లు వెళ్లవలసి ఉంది. తద్వారా కుటుంబ పెద్దల పనులు వదులుకొని పిల్లల చదువుల కోసం పనులు వదులుకొని ఇంట్లోనే ఉండడం వల్ల పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులు అప్పల పాలు గురికావా ల్సివస్తుంది. చిన్నపి ల్లలు దూరం కావడంతో భయప డాల్సి ఉంది.కావున నక్కలగుట్ట ప్రాంతంలో మిగులుగా ఉన్న ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు స్థలం కేటాయించి న్యాయం చేయాలని కోరారు.

## చేతికందే ఎత్తులో ప్రమాదం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** నిత్యం వందలాది మంది ప్రజలు, అధికారులు సంచరించే ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం గా గత ఆరు నెలలుగా చేతికందే ఎత్తులో విద్యుత్ ఉన్న పట్టించుకోక పోవడంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ కార్యాలయానికి విద్యుత్ అవసరాల నిమిత్తం గత ఆరు నెలల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ వైరు చేతికి అందే ఎత్తులో ఉన్నందున ఆసుపత్రికి వచ్చే రోగులు, ఆసుపత్రికి సంబంధించిన 104, 108 వాహన దారులు ప్రమాదపు అంచున సంచరించాల్సిన పరిస్థితి నెలకొంది. సంబంధిత విద్యుత్ వైరు ఎంపీడీవో కార్యాలయం, తాసిల్దార్, కార్యాలయం, పశువైద్యశాల, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో తక్కువ ఎత్తులో ఉండడంతో ఆయా కార్యాలయాల కు, ఆసుపత్రులకు తమ అవసరాల నిమిత్తం, సమస్యలు పరిష్కారం నిమిత్తం వచ్చే ప్రజలు భయాందోళనలతో రాకపోకలు సాగిస్తున్నారు. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసిన ఫలితం లేకుండా పోయిందని అధికారులు ప్రజలు వాపోతున్నారు. తక్షణమే విద్యుత్ వైరును ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎత్తులో ఏర్పాటు చేయాలని పలువురు కోరారు.

## అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని ఆర్డీవోకు వినతి



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మిగిలిన 1801 మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కేంద్రం పుట్టపర్తిలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో శుక్రవారం వేలాది మంది అంగన్వాడీ కార్యకర్తలు గణేష్ సర్కిల్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో సువర్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గర్భవతులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు అంగన్వాడీలు అనేక సేవలు అందిస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు కూడా అమలు చేయాలన్నారు. లబ్ధిదారులకు ఇచ్చే కందిపప్పు క్వాంటిటీ పెంచాలన్నారు. అంగన్వాడి సెంటర్ లను బలోపేతం చేయాలని, ప్రీ స్కూల్ పిల్లల తల్లులకు తల్లికి వందనం వర్తింపజేయాలని, పని భారం తగ్గించాలని, 5జి నెట్వర్క్ కలిగిన సెల్ ఫోన్స్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సి.ఎస్.శ్రీదేవి, వి. శ్రీదేవి, అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.ఎల్. నరసింహులు, శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్ సీఐటీయూ సీనియర్ నాయకులు రామ కృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, ఆఫీస్ బేరర్స్ పైపల్లి గంగాధర్, ముత్యాలు, బాబ్జాన్, రాము, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు రంగమ్మ, సుజాత, చంద్రకళ, ఉషారాణి, లక్ష్మి, రమణమ్మ,పద్మ, బావమ్మా, నాగమణి, శోభ, దీనా, సుశీల, మణిమల, భాగ్యమ్మ, భారతి పాల్గొన్నారు, ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సంఘీభావం తెలిపారు.

## ఆటో స్టాండ్ పునరుద్ధరించాలి : సిఐటియు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గత 20 సంవత్సరా లుగా స్థానిక ఆటో రవాణా వాహన దారులు తమ వాహనాల నిమిత్తం ఏర్పాటు చేసుకున్న ఆటో స్టాండ్ స్థలము లో దుకాణాలు ఏర్పాటు చేశారని, వాటిని తొలగించి ఆటో స్టాండ్ పునరుద్ధ రించాలని సిఐటియు నాయకులు శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.స్థానికంగా వాహనాల ద్వారా సుమారు 70 కుటుం బాలు జీవిస్తున్నారని, తమ జీవనోపాధి నిమిత్తం అప్పులు చేసి వాహనాలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. వాహనాల ద్వారా వచ్చి బాడుగతో రుణాలు తీర్చు కుంటూ, బ్రతుకులు వెల్లదీస్తున్నారన్నారు. చేసిన అప్పులు తీర్చాలన్న జీవనం సాగించాలన్న వారికి బాడుగలు లేకుండా పోయాయన్నారు. ప్రస్తుతం వాహనాలు నిలపడానికి ఆటో స్టాండ్ లేకపోవడంతో బాడుగలు లభించని పరిస్థితి నెలకొంది అన్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం వాహనదారులకు జీవనోపాధి కి ఉపయోగపడేలా వాహనాలు ఒకేచోట నిలుపుకునేలా అప్పటి అధికారులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. 20 సంవత్సరాలుగా అదే స్థలములో తమ వాహనాలు నిలుపుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం జాతీయ రహదారికి ఇరువైపులా కాలువల నిర్మాణం చేపట్టడం తో ఆటో స్టాండ్ తొలగించడం జరిగిందని, ఇదే అదునుగా భావించి కొందరు రాజకీయ నాయకుల అండదండలతో ఆటో



స్టాండ్ ప్రదేశంలో బంకులు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. తద్వారా ఆటో స్టాండ్ లేక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. వాహనాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న 70 కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గత 20 ఏళ్లుగా కొనసాగుతున్న ప్రదేశంలో ఆటో స్టాండ్ పునరుద్ధరించాలని అధికారులకు వారు విన్నవించారు. ఈ విషయమై పలు దఫాలుగా పత్రాలు అందజేసిన ఫలితం లేకుండా పోయింద న్నారు. తక్షణమే ఆటో స్టాండ్ ను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి బాబ్జాన్, బండల వెంకటేష్, శ్రీరామ్ రెడ్డి, నరేష్, శ్రీహరి, చిన్న వెంగముని, ఆంధ్ర ప్రదేశ్ ర్యాలీ యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## అఖిలభారత బంజారా సేవా సంఘం సభను జయప్రదం చేయండి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఈనెల 14న నిర్వహించే అఖిల భారత బంజారా సేవా సంఘం సభను జయప్రదం చేయాలని ఏబీబీఎస్ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సేవే నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిగుబ్బ మండలం లో ఎక్కువగా గిరిజన తండాలు ఉన్నాయి. మారుమూల తండాల్లో మౌలిక వసతులు లేక అనేక సమస్యల తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిలో ప్రధానంగా ఏబీ పల్లి తండా నెట్వర్క్ సమస్య, జెకెపల్లి తండా రహదారి సమస్య, మారుమూల తండాల్లో ప్రధాన సమస్యలపై సభలో చర్చించే విధంగా చర్చిస్తామని, ముదిగుబ్బ మండలంలోని తండాలలో గిరిజనులు ప్రతి ఒక్కరూ సభలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత బంజారా సేవా సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు సేవే నాయక్, మాజీ ప్రిన్సిపాల్ తిరుపాల్ నాయక్,ఆంజనేయులు నాయక్, శీన నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణకు తరలి వెళ్లిన భాజపా నాయకులు



**కూడేరు మేజర్ న్యూస్:** బిజెపి నాయకులు కూడేరు మండలం నుండి భాజపా నాయకులు అనంతపురంలో జరిగిన మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి విగ్రహ ఆవిష్కరణ కొరకు భారీగా తరలి వెళ్లారు. అనంతపురం బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆదేశాల మేరకు శుక్రవారం జరిగిన ఎన్డీఏ కూటమీ నాయకులు కార్యక్రమంలో పాల్గొంటున్న సందర్భంగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వీఎన్ మాధవ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, విద్యా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లాలో ఉన్నఎమ్మెల్యేలు వాజ్పేయివిగ్రహా విష్కరణలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా భార్యాభ నాయకులు మాట్లాడుతూ మాజీ భారత ప్రధానమంత్రి, భారతరత్న,అటల్ బిహారీ వాజ్పేయి,మూడు సార్లు ప్రధాన మంత్రిగామన దేశానికి ఎన్నో సేవలు అందించారని. ఎంతోగర్వించ దగ్గ ,మహానాయకుడయ్యారని ఈ సందర్భంగా కొనియాడారు,వాజ్పేయి దేశంలోని ప్రతి గ్రామము బాగుండాలి అనే ఉద్దేశంతో ప్రధానమంత్రి గ్రామీణసడక్ యోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందని. ఆయన నాయకత్వంలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అలాంటి నాయకుడిని స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతమని. ఆయన విగ్రహాన్ని అనంతపురంలో ఆవిష్కరణ చేస్తున్న శుభ సందర్భంగా ఎన్డీఏ కూటిమి నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగరాజు, మాజీ మండల అధ్యక్షుడు శివరాంపేట ఆంజనేయులు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు,కేమలోబులు,కోర్రకోడు గోపాల్, ఎం.రామాంజనయులు, వెంకటేష్ నాయక్, నాగిరెడ్డిపల్లి శ్రీనివాసు లు, బాలకృష్ణ, ఉరవకొండబిజెపి నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శం ఆ మహిళ ఉపాధ్యాయురాలు



**సోమందేపల్లి,మేజర్ న్యూస్ :** నేటి కాలంలో ప్రతి ఒక్కరు తమ బిడ్డ లను కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తారు.తమ పిల్లలకు కాన్వెంట్ చదువులు చెప్పిస్తా రు.వారి కోసం ఎంతో కష్టపడతారు. ప్రతి తల్లిదండ్రులు,ఐతే దీనికి భిన్నంగా తన కొడుకుని తను టీచర్ గా పని చేసే పాఠశాలలోనే చదివిస్తుంది ఆ ఉపాధ్యాయిని,శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రం కి చెందిన స్వర్ణ ప్రభుత్వ ఉపాధ్యాయిని.ఈమె సోమందేపల్లి మండలం కొలిమిపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తోంది. ఇదే పాఠశాలలో తన కుమారుడు సాత్విక్ (07) ను చదివిస్తోంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రైవేటు పాఠశాలలో చదివిస్తారు కదా మీరు ప్రభుత్వపాఠశాలలో మీరు పని చేస్తున్న చోటే మీ బాబుని ఎందుకు చదివిస్తు న్నారు అనిప్రశ్నించగా, తను ప్రభుత్వ ఉపాధ్యాయిని అని,తన మీద,తను చెప్పే పాఠాల మీద నాకు నమ్మకం ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం ఉన్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీలు ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన చదువు ఉందని,తన బాబు నీ అందుకే ప్రభుత్వ పాఠశాలలో చదివి స్తున్న అని స్వర్ణ తెలిపారు.ఈ టీచర్ ఎందరికో ఆదర్శంగా నిలిచి,ప్రభుత్వ పాఠశాల, అందులోని విద్య విలువ అందరికీ తెలిసేలా చేశారు. ఇందులో ఇంకో కొస మెరుపు ఏంటంటే సాత్విక్ తన తల్లిని పాఠశాలలో మేడం అని పిలుస్తారు.



## గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్‌కు సన్మానం

**అమడగూరు, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్ నియమిస్తూ ఉత్తర్వులు అయ్యాయి మండల వడ్డెర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ కు చెందిన వడ్డే వెంకట్ గత మూడు దశాబ్దాలుగా తెలుగు దేశం పార్టీలో అంచలంచెలుగా ఎదిగి ఎన్నో ఉన్నతమైన పదవులు పొంది తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. అదేవిధంగా వడ్డెర్లు తెలుగు దేశం పార్టీకి వెన్నముక లాంటి వాళ్ళు పార్టీ ప్రతిష్టకు పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంకట్ చేసిన సేవలు గ్రహించి వెంకట్ టు ఎంతో ఉన్నతమైన పెద్ద మనసుతో పార్టీ కష్టకాలంలో కూడా పనిచేశారని ఆయన సేవలు అమోఘమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు వడ్డెర సంఘం నాయకులు బొట్టు సుధాకర, కొండ నాగరాజు, టైలర్ జయరాం, వడ్డెర సంఘం అధ్యక్షులు పెనుగొండ రమణప్ప, లక్ష్మన్న, రామచంద్ర, వెంకటరమణ, దేరంగుల అనిల్, దేరంగుల రామంజులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై 15న ఆందోళనలను జయప్రదం చేయండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15న జిల్లావ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి మల్లికార్జున ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో లక్షలాది ఎకరాలలో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఉద్యాన పంటలను పండించారని తీరా దిగుబడి వచ్చే సమయానికి అన్ని పంటలు ధరలు అమాంతం తగ్గిపోయాయని, దీనివల్ల లక్షల రూపాయలు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగిరాని పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లాలో అన్ని పంటలు మొక్కజొన్న పత్తి అరటి వరితో పాటు కాయగూర ధరలు పూర్తిగా పతనమయ్యాయనీ, ఈ ధరలు పతనం కావడానికి ప్రభుత్వ విధానాలతో పాటు వ్యాపారస్తులు కూడా కుమ్మక్కై ధరలను అమాంతం తగ్గిస్తున్నారన్నారు. రైతులు తమ పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక .. చేసిన అప్పులు తీర్చలేక రైతులు ఇలా ఆత్మహత్యలు చేసుకుంటున్నా రైతులపై ప్రభుత్వం ఏమాత్రం చీమకుట్టినట్లు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు రూ. 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెంచేందుకు ఈనెల 15వ తేదీన జ అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల ఎదుట ఆందోళనలలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన మండల కన్వీనర్ కల్లుమరి నాగరాజు



**మడకశిర, మేజర్ న్యూస్:** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షు లు, ప్రధాన కార్యదర్శులతో కాఫీ కబుర్లు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని మడకశిర మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కన్వీనర్ నాగరాజును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆప్యాయంగా పలకరిస్తూ, తెదేపా శిక్షణ కార్యక్రమాలు ఎలా జరిగాయని అడిగి తెలుసు కున్నారు. గత ఎన్టీఆర్ హయాంలో ఎర్రటి ఎండలో చెట్ల కింద శిక్షణ ఇచ్చే వారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేసుకున్నారు. మారుతున్న పరిస్థితులను అనుగుణంగా నాయకులు తమ నాయకత్వ లక్షణాలను మెరుగుపరచుకో వాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండల కన్వీనర్లకు,పార్టీ ప్రధాన కార్యదర్శులకు సూచించారు.

## జిల్లా కేంద్రం పై మున్సిపల్ కౌన్సిల్‌లో ఏకగ్రీవ తీర్మానం చేయాలి.

### - జిల్లా సాధన కమిటీ నాయకులు వినతి



**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురాన్ని జిల్లా కేంద్రం గా చేయాలని మున్సిపల్ కౌన్సిల్ లో ఏకగ్రీవ తీర్మానం చేయాలని జిల్లా సాధన కమిటీ నాయకులు శుక్రవారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాధన కమిటీ నాయకులు ఇందాద్, ఉమర్ ఫరూక్ మాట్లాడుతూ హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి అనే ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ ను నెరవేర్చేందుకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సహకరించాలన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ల ఆమోదం కోసం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల సౌకర్యాలు, పట్టణ అభివృద్ధి, రవాణా సౌకర్యాలు, ప్రాంతీయ ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం జిల్లా సాధన కమిటీ సభ్యులు బాబావలి, శ్రీరాములు, నూర్ మహమ్మద్, ఫరూఖ్ ఖాన్, శంకర్, రవికుమార్, నరసింహమూర్తి, ఇమ్రాన్, ఇంతియాజ్, న్యాయవాదులు ఉదయసింహ రెడ్డి, అతీక్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ప్రాంతీయ సదస్సు ను జయప్రదం చేయండి..

### - పి డి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు



**హిందూపురం మేజర్ న్యూస్:** రాయలసీమ ప్రాంతీయ సదస్సులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు. స్థానిక పట్టణంలోని ఇందిరా పార్కులో శుక్రవారం పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేసి రాయలసీమ ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీన కడప నగరం లో జరగబోయే రాయలసీమ ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని కోరారు.రాయలసీమ సమగ్ర అభివృద్ధికి లక్ష కోట్ల రూపాయలు కేటాయించాలి, దానితోపాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసి రాయలసీమ వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాలను ఏర్పాటు చేసి విద్య పరంగా సమగ్ర అభివృద్ధి చేయాలని, దానితోపాటు నిరుద్యోగుల సమస్యలను గుర్తించి దాని నివారణకు ఉద్యోగ కల్పనకు ప్రత్యేకమైన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాయలసీమ సమగ్ర అభివృద్ధికి కోసం పోరాటానికి ఈ రాయలసీమ ప్రాంతీయ సదస్సును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సదస్సుకు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు విద్యార్థి సంఘం అధ్యక్షులు బాబావలి, నాయకులు అనుదీప్ ,నాజీర్ ,పార్థు ,భరత్ ,శశి ,ప్రణీత్, అక్షయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఇంధన పరిరక్షణపై తిరుపతిలో సైన్స్ ఎగ్జిబిషన్

### విద్యార్థులకు స్టాల్స్ ఏర్పాటు పోటీలు

### 17వతేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలి

### ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి



**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్:** ఇంధన పరిరక్షణ వారోత్సవాలలో భాగంగా ఈనెల 19, 20 తేదీల్లో తిరుపతిలోని శ్రీ పద్మావతి కళ్యాణ మండపం, బ్లాక్ నంబరు-2లో సైన్స్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్ లో విద్యార్థులకు ఇంధన పరిరక్షణ - ఆవశ్యకత అంశంపై స్టాల్స్ ఏర్పాటు పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వతరగతి చదివే విద్యార్థులు మాత్రమే పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు తమ పేరు, పాఠశాల పేరు, చిరునామా, మొబైల్ నంబరు, ఈ-మెయిల్ ఐడి తదితర వివరాలను వాట్సాప్ నంబరు 87124 80430కు పంపడం ద్వారా నమోదు చేసుకోవాల ని సూచించారు. దీంతోపాటు ఇంధన పరిరక్షణ అంశంపై సంస్థ పరిదిలోని 9 జిల్లాల్లో విద్యార్థులకు వక్తృత్వపు, క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నారని, ఈ పోటీల్లో పాల్గొని, గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 17వతేదీన తిరుపతి నుంచి ఆన్లైన్ ద్వారా ఫైనల్ రౌండ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విజేతలకు ఈనెల 20వతేదీన బహుమతుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లా పార్టీ ఆఫీసుకు చేరిన కోటి సంతకాలు పత్రాలు



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో చేపట్టారు. అందులో భాగంగా శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సేకరించిన సంతకాల వినతి పత్రాలు నింపిన బాక్సులను ఇచ్చుటకు నియోజకవర్గ పార్టీ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా పార్టీ కార్యాలయం వరకూ జరిగిన ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డికి సింగనమల సమన్వయకర్త మాజీ మంత్రి శైలజ నా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్ రెడ్డి, ఎల్ మ్ మోహన్ రెడ్డి,నార్పల సత్యనారాయణ రెడ్డి, గువ్వల శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులపై దాడులను అరికట్టాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గిరిజనులపై దాడులను అరికట్టాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప కు శుక్రవారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గర్మా మల్లికార్జున నాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దాడులను అరికట్టాలని, దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలనప్పటికీ గిరిజనులు పైన గిరిజన మహిళలు,విద్యార్థుల పైన వివక్షకు అవమానాలకు గురవుతున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పూర్తిగా పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారని గిరిజనుల పైన, కులం పేర్లతో దూషించి దాడులు చేసిన గాని పోలీస్ స్టేషన్ కు వెళ్లి కేసులు పెడితే తిరిగి గిరిజనులపైనే కౌంటర్ కేసులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పై దాడులను అరికట్టి, స్టేషన్ బెయిల్లను రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎరుకుల శ్రీనివాసులు, గిరిజన ప్రజా సంక్షేమ సంఘం నాయకులు రాజు నాయక్,సురేష్ నాయక్, మోహన్ నాయక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డి.కె రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## మెహతాజ్ కుటుంబానికి న్యాయం చేయాలి

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీ. జాఫర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని డిసిఎంఎస్ కాలనీలో ఓ షెడ్డులో 12 సంవత్సరాలుగా బంకు నిర్వహిస్తూ.. షెడ్డు కూల్చివేతతో ఉపాధి కోల్పోయి ఆత్మహత్యకు యత్నించిన గానుగ మెహతాజ్ కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, యూజెఏసీ అధ్యక్షులు సి జాఫర్ శు క్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. షెడ్డు కూల్చివేతతో మెహతాజ్ .. విషం తాగి ఆత్మహత్యకు యత్నించగా.. ఈనెల 7, 8,9 తేదీలలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో.. మెహతాజ్ కుమారుడు ఇస్మాయిల్ తల్లి ఉన్న సెల్ ఫోను తన దగ్గరే ఉంచుకొని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిద్ర పోగా, ఆ సెల్ ఫోను ఎవరో దొంగలించారని, దీనిపై టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశారన్నారు.

డీసీఎంఎస్ రోడ్డులోని మెహతా జ షెడ్డులో రెండు గ్యాస్ సిలిండర్లు, ఒక కొత్త స్టవ్, ఆటో సామాన్లు, హొటల్ సామాన్లు మొత్తం దోచుకుని వెళ్లారనీ, ఇంత దుర్మార్గం జరుగుతున్న అధికార పార్టీ, డీసీఎంఎస్ అధికారులు గానీ, స్పందించకపోవడం శోచనీయం అన్నారు. వెంటనే ఆ కుటుంబానికి ఉపాధి కల్పించి న్యాయం చేయాలని జాఫర్ డిమాండ్ చేశారు.

## సీతారాముల గుడి ప్రతిష్టకు వైసీపీ నాయకులు మనోజ్ మింటు కు ఆహ్వానం పలికిన గ్రామ పెద్దలు...



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:- సత్య సాయి జిల్లా పరిగి మండలంలో 14 న శ్రీరంగరాజు పల్లి లో శ్రీ సీత రాముల గుడి ప్రతిష్ట వైభవంగా జరగనున్నది. ఈ సందర్భంగా హిందూపురం లో వైసిపి యువజన నాయకులు మనోజ్ ( మింటు) ను శ్రీరంగరాజు పల్లి పెద్దలు మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. శ్రీ సీతరాముల గుడి నిర్మాణంలో 50 వేల రూపాయలు విరాళం కూడా మనోజ్ మింటు అందజేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీరంగరాజు పల్లి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త ను పరామర్శించిన వేణు రెడ్డి



లేపాక్షి మేజర్ న్యూస్:- లేపాక్షి మండల వైసీపీ కార్యకర్త నారాయణస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు ఈ విషయాన్ని తెలుసుకున్న నియోజకవర్గ వైసీపీ సీనియర్ నేత వేణు రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తను పరామర్శించడం జరిగింది వేణు రెడ్డి మాట్లాడుతూ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని ఆయనకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నిసార్ , వైస్ ఎంపీపీ అంజిన రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సురేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మైలారప్ప, గోపి తదితరులు పాల్గొన్నారు.

## వాజ్పేయి విగ్రహావిష్కరణలో పాల్గొనేందుకు బయలుదేరిన తెలుగు తమ్ముళ్ళు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో నూతనంగా నిర్మిస్తున్న భాజపా అగ్ర నేత వాజ్పేయి విగ్రహావిష్కరణలో భాగంగా తెలుగు తమ్ముళ్లు రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం తరలిరారు.. ఈ నేపథ్యంలో హీరేహాళ్ మండలము నుంచి పార్టీ అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురానికి విగ్రహావిష్కరణలో పాల్గొనడానికి వెళ్లారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి విగ్ర ఆవిష్కరణ అనంతపురం నగరంలో చేయడం సంతోషదగ్గ విషయమని నాయకులు అన్నారు.. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఎంపిటిసి తలారి గంగాధర్, పార్టీ ఉపాధ్యక్షులు దొడగట్ట రామాంజనేయులు, నాయకులు నాగలాపురం నారాయణస్వామి, గుండ్లపల్లి వెంకటేశులు, గోవిందు, పరంధామయ్య, తదితరులు ఉన్నారు.

## వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చంద్రగిరి గొల్ల రాధ



**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చంద్రగిరి గొల్ల రాధ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆమె పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. తనకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా నియమించినందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆమెకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పెద్ద ఎత్తున కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ విజయానికి ప్రత్యేకంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి పోరాటంలోనూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులను ఐక్యం చేసుకుంటూ పార్టీ విధానాలతో ముందుకు వెళ్లాలని కోరారు.

## ముస్లింల హక్కుల సాధనకు కృషి చేద్దాం

### డాక్టర్ అబ్దుల్ రజాక్ గఫూర్



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 12:** భారత కమ్యూనిస్టు పార్టీ, ఒంగోలు లో జరిగిన 25వ రాష్ట్ర మహాసభలలో సిపిఐ మైనారిటీ విభాగం ఆల్ ఇండియా తంజీమ్ -ఏ - ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా సి. జాఫర్ ఏకగ్రీవంగా ఎంపికైన సందర్భంగా సన్మాన సభ నిర్వహించారు. శుక్రవారం మస్జీద్ ఏ మహమ్మాదియా, గఫూర్ కాలని లో మస్జీద్ ముతవలి డా అబ్దుల్ రజాక్ గఫూర్ మరియు కమిటీ మెంబెర్స్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర త%శీ%జీమ్ -ఏ-ఇన్సఫ్ ప్రధాన కార్యదర్శి సి. జాఫర్ సాబ్ కి సన్మానం చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతు, ముస్లిం లహక్కులను కాపాడుట, ముస్లిం ల వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా, ఆస్తులపై దౌర్జన్యాలు, అక్రమాలు జరకుండా న్యాయం ప్రకారం జరుగుటకు, అనాధ ముస్లింలను, దారి తప్పిపోయిన వారిని కాపాడుట తంజీమ్ -ఏ - ఇన్సఫ్ విధివిధానము అని తెలిపారు. డా గఫూర్ మాట్లాడుతు ఈ రోజులలో ముస్లిం లపై మరియు ఆస్తుల పైన, కష్టం నష్టంములలో ముస్లిం లకు అండగా వుండాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో హాఫిజ్ మౌలానా సద్దాంహుస్సేన్, ఖాజా ఖుశల్ ఇంజినీరిగ్ వారి మదార్ సాహెబ్, జీలన్, నూర్,మస్జీద్ కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు 26 వేల వేతనం ఇవ్వాలి..




**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో అంగన్వాడీలు ఆందోళన నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు గణేష్ సర్కిల్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి అనంతరం ధర్నా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా గర్భవతులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు అంగన్వాడీలు అనేక సేవలు అందిస్తున్నారనీ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు కూడా అమలు చేయాలన్నారు. లబ్ధిదారులకు ఇచ్చే కందిపప్పు క్వాంటిటీ పెంచాలన్నారు. అంగన్వాడీల సెంటర్లను బలోపేతం చేయాలని, ప్రీ స్కూల్ పిల్లల తల్లులకు తల్లికి వందనం వర్తింపజేయాలని, పని భారం తగ్గించాలని, 5జి నెట్వర్క్ కలిగిన సెల్ ఫోన్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో సువర్ణకు వినతిపత్రం అందజేశారు.




## లేపాక్షి ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో అన్నదానం

**లేపాక్షి మేజర్ న్యూస్:-** మండల కేంద్రంలో ని స్ధానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శుక్రవారం గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న తరుణంలో వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుండడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. దాదాపు 85 మంది మహిళలు అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు. ప్రతి ఒక్క గర్భవతి పౌష్టికాహారం తీసుకొని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటారని వైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమానందం మిత్రమండలి , అధికారులు పాల్గొనడం జరిగింది.

## పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ రెడ్డి కి సన్మాన కార్యక్రమం లో : సర్పంచ్



గుడిబండ మేజర్ న్యూస్:- గుడిబండ మండలం పంచాయతీ కార్యదర్శి గా నిధులు నిర్వహిస్తున్న ప్రకాష్ రెడ్డి పదోన్నతి పైన ఆగలి మండలం డిప్యూటీ ఎంపీడీవో గా ప్రకాష్ రెడ్డి నియమితులయ్యారు బదిలీ తో పోవడం ద్వారా ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా సర్పంచ్ యంగ్ డైనమిక్ లీడర్ జి బి కరుణాకర్, తాళికెర సర్పంచ్ రంగస్వామి, శశిధర్,దుర్గేష్, పాల్గొన్నారు, మండల పరిషత్ అధికారులు,నాగరాజు నాయక్ మరియు రెవిన్యూ డిప్యూటీ తాసిల్దార్ రామ్ గోపాల్ రెడ్డి వీఆర్వోలు మండలం నుంచి వచ్చిన సచివాలయం అధికారులు, ఉపాధి హామీ ఏపీఓ జగదీష్ , వెలుగు అధికారులు గుడిబండ పంచాయతీ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## విద్యకు పేదరికం అడ్డు కాకూడదు

### నిరుపేద విద్యా కుసుమానికి ఆర్థిక సాయం అందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : పేదరికంతో ప్రతిభగల విద్యార్థులు విద్య కు దూరం కాకూడదు అని సంకల్పించారు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఇందులో భాగంగా కళ్యాణదుర్గం మండలంలోని ఓ గ్రామానికి చెందిన సిద్దార్ధ్ అనే విద్యార్థి కళాశాల ఫీజు కట్టలేక నెల రోజుల నుండి ఇంటి వద్దనే క్రుంగిపోయేవారు. స్నేహితుల ద్వారా మాస్టారు బద్దేనాయక్ సామజిక సేవా కార్యక్రమాలు తెలుసుకొని మాస్టారు బద్దే నాయక్ విధులు నిర్వహిస్తున్న శెట్టూరు మండలం మాకొడికి పాఠశాలకు విచ్చేసి తన కుటుంబ పరిస్థితి గురించి వివరించగ చలించిపోయిన బద్దే నాయక్ విద్యార్ధి చదువుతున్న కళాశాల ప్రిన్సిపల్ కు ఫోన్ చేసి వాస్తవాలు తెలుసుకున్నారు. వెంటనే నేరుగా కళాశాలకు రూ. 20,000/-ఫీజు చెల్లించి రసీదు తీసుకున్నారు. నేటి నుండి విద్యార్థి కళాశాలకు వెళ్లేలా చేశారు. ఆ విద్యార్థి సిద్దార్థ్ అనంతపురంలో కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్నారు. **10వ తరగతిలో 579/600...** ఇంటర్ మెదటి సంవత్సరం 447/470 మార్కులు పొందారు. ఇంత ప్రతిభ గల విద్యార్థి చదువుకు దూరం కాకూడదని కళాశాలకు వెంటనే ఫీజు చెల్లించా అని బద్దే నాయక్ తెలిపారు. విద్యార్థి పట్ల సామాజిక భావం చూపి కళాశాలకు వెళ్లేలా చేసిన మాస్టారు బద్దే నాయక్ ని గ్రామస్తులు, యువకులు ప్రశంసించారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మాట్లాడుతూ.. ఒకప్పుడు నేను చదువుకొనేందుకు ఆర్థిక ఇబ్బందులతో ఎన్నో కష్టాలు పడ్డాను అని ఆ కష్టం ఏ విద్యార్థికి రాకుండా ఉండాలనే నాకు ఉద్యోగం వచ్చాక నిర్ణయం తీసుకున్నా అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం లో విద్యా, వైద్యానికి దూరం కాకూడదని తన వంతుగా సాయం చేస్తున్నా అని అన్నారు.



## కుష్టు వ్యాధి తో వచ్చే అంగవైకల్యం
# నివారణ పై పునరావాస శిబిరం

**వైద్య అధికారి ఎస్ ఉషారాణి**

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం గోటుకూరు గ్రామపంచాయతీ పరిధిలోని లెప్రసీ కాలనీ యందు శుక్రవారం కుష్టు వ్యాధి తో వచ్చే అంగవైకల్యం నివారణ పై పునరావాస శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డిపిఎమ్ఓఎంపీ మరియదాస్, హెల్త్ సూపర్వైజర్ రవీంద్ర ఎం ఎల్ హెచ్ పి కుమారి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ కుష్టు వ్యాధితో, అంగవైకల్యము ఉన్నవారికి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఈ కార్యక్రమం ప్రతినెల 12వ తేదీ ప్రభుత్వం ఆదేశాల, జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్య అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు,బి చంద్రకళ, టి వసుంధర, మరియు ఆశలు లెప్రొసీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## ఆధునిక సాంకేతికతతో అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేస్తున్న రాయదుర్గం పోలీసులు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్** జిల్లా ఎస్పీ .జగదీష్ %గూ% ఆదేశాలతో రాయదుర్గం మండలం చదం గొల్లలదొడ్డి గ్రామ పరిసరాలలో డ్రోన్లు ఎగురవేసిన పోలీసులు ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్టు... రూ. 15050/- నగదు స్వాధీనం చేసుకున్నారు. రాయదుర్గం పోలీసుల సమర్థవంతమైన నిఘా చర్యల్లో భాగంగా, సి.ఐ జయనాయక్ ఆధ్వర్యంలో పోలీసులు చదం గొల్లలదొడ్డి గ్రామంలో డ్రోన్ సర్వైలెన్స్ నిర్వహించారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి నేరాలను నిరోధించాలన్న పోలీసుల సంకల్పానికి ఇది మరో ఉదాహరణగా నిలిచింది.డ్రోన్ పర్యవేక్షణ సమయంలో ఆ ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులు గుర్తించబడ్డారు. వెంటనే పోలీసులు చురుకైన చర్యలతో వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.ఈ సంఘటనపై %జతీ. చీ.198/2025 ఖ/o 9(1) ైూ ‡ుఎఅన్ర ాూ% కింద కేసు నమోదు చేయబడింది. ముద్దాయిల వద్ద నుండి ?15,050/- నగదు మరియు పేకాటకు ఉపయోగించిన వస్తువులు సీజ్ చేయబడ్డాయి.ఆ ప్రాంతంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిర్మూలించేందుకు రాయదుర్గం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు

## వడ్డీపల్లి మట్టి రోడ్డు గుంతల
# మట్టితో పూడ్చివేత పనులు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రెడ్డి చెరువు పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గట్టం వినోద్ కుమార్ ఆధ్వర్యంలో రెడ్డి చెరువుపల్లి పంచాయితీలోని వడ్డిపల్లి గ్రామంనకు మట్టి రోడ్డుపై వున్నా గుంతలను మట్టితో పూడ్చడం జరిగింది. వడ్డీపల్లి గ్రామ ప్రజలకు రహదారి సమస్య ఉండడంతో వారి వినతి మేరకు, మట్టి రోడ్డు వేయించి గుంతలను పూడ్చాలని కోరగా పనులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డిచెరువు పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఊరి ప్రజలు మంత్రి సవితమ్మకి సర్పంచ్ వినోద్ కుమార్ ధన్యవాదాలు తెలపడం జరిగింది.



# లక్ష టన్నుల వేస్ట్ డిస్పోజల్ పూర్తి కావాలి..

**మిగిలినది జనవరి 15 నాటికి పూర్తి చేయాలి..**
**జనవరి నెలాఖరు నాటికి డంపింగ్ యార్డులో లెగసీ వేస్ట్ ఉండరాదు..**
**డంపింగ్ యార్డు స్థానే మంచి పచ్చదనం ఉండాలి**
**రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్**



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** బయో మైనింగ్ సైట్ లో జనవరి నెలాఖరు నాటికి లెగసీ వేస్ట్ బయోమైనింగ్ యాక్టివిటీని పూర్తి చేయాలనీ, డంపింగ్ యార్డు స్థానే మంచి పచ్చదనం ఉండేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డు లో ఉన్న బయోమైనింగ్ సైట్ ను రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్, స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్, మున్సిపల్ అధికారులు, జిగ్మ కంపెనీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఈ బయో మైనింగ్ సైట్ కి అర్బన్ శాసన సభ్యులు వారి ఆహ్వానం మేరకు రావడం జరిగిందనీ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇక్కడ ఉన్నటువంటి లెగసీ వేస్ట్ బయోమైనింగ్ యాక్టివిటీ నిర్దేశిత పద్ధతిలో జరుగుతోందా అని పరిశీలనకు వచ్చామన్నారు. గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేసి ఎక్కడికక్కడ చెత్తని కుప్పలు కుప్పలుగా వదిలి వెళ్లిపోతే, మరి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి డంపింగ్ యార్డ్‌లో ఉన్న లక్షల టన్నుల చెత్తని క్లియర్ చేసే బాధ్యతను తీసుకొని కోట్లాది రూపాయలు వెచ్చించి బయోమైనింగ్ యాక్టివిటీ చేస్తున్నామని తెలిపారు. అనంతపురంలో కూడా గత ప్రభుత్వం హయాంలో దాదాపు 10 ఎకరాల్లో చెత్త కుప్పలతో నింపేసిందన్నారు. ఈ 10 ఎకరాల్లో ఉన్న చెత్తని మరి రెండు దశలుగా చేపట్టి మొదటి ఫేజ్ లో దాదాపు 3 లక్షల 30 వేల టన్నులు, సెకండ్ ఫేజ్ లో ఇంకొక లక్ష 70 వేల టన్నులు, దాదాపు 5 లక్షల టన్నుల చెత్తని ఇక్కడి నుంచి క్లియర్ చేసే కార్యక్రమం జరుగుతున్నదని తెలిపారు. ఈ అంశంపై సమీక్షిస్తూ బయోమైనింగ్ యాక్టివిటీ చేస్తున్న జిగ్మా సంస్థను నిర్దేశిత సమయంలోపు చెత్తను క్లియర్ చేయాలని గట్టిగా హెచ్చరించారు. అనంతపురం జిల్లా ఇందులో వెనుకబడి ఉందన్నారు. ఈ లెగసీ క్లియర్ కొరకు సదరు కార్యక్రమానికి జిగ్మా కంపెనీ అనుసంధానంతో రూ. 17.49 కోట్లు వ్యయంతో చేపట్టడం జరిగిందన్నారు. ఈ నెలాఖరులోపు లక్ష టన్నులు ప్రాసెస్ చేయబడిన వేస్ట్ లెగసీ డిస్పోజల్‌ని ఈ డిసెంబర్ నెలాఖరులోపు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించారు. ఈ ప్రాసెస్డ్ వేస్ట్ లో ఉన్నటువంటి ఆర్డీఎఫ్ గానీ, ఇనర్ట్స్ గానీ, సిల్ట్ గానీ ఇవన్నీ కూడా ఈ నెలాఖరులోపు డిస్పోజ్ చేయాలని గట్టిగా లక్ష్యాన్ని నిర్దేశించారు. మిగిలి ఉన్న చెత్త ప్రాసెసింగ్ ప్రక్రియను కూడా రానున్న జనవరి లోని సంక్రాంతి నాటికి పూర్తి చేసి జనవరి నెలాఖరికి ఈ డంపింగ్ యార్డ్‌లో ఇంకా పాత చెత్త అనేది లేకుండా చేయాలని గట్టి సంకల్పంతో పనిచేస్తా ఉన్నామని, అదే దిశలో సదరు కంపెనీ ప్రణాళికా బద్ధంగా పని చేయాలని సూచించారు. అదనంగా ఇంకొక ట్రామెల్ మెషిన్ కూడా ఇక్కడికి తీసుకురావడం జరిగిందనీ, వచ్చే గురువారానికల్లా అది కూడా ప్రారంభించబోతున్నామని అన్నారు. ఆ విధంగా గట్టి సంకల్పంతో అనంతపురం పట్టణానికి సంబంధించి ఏదైతే ముఖ్యమంత్రి గత ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారో ఆ హామీని ఖచ్చితంగా నెరవేర్చి ఇక్కడ ఉన్నటువంటి లెగసీ వేస్ట్ మొత్తాన్ని కూడా క్లియర్ చేసి దీనిని ఒక సుందరమైన గ్రీన్ స్పేస్‌గా, పార్క్‌గా తయారు చేయబోతున్నామన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో మళ్ళీ చెత్త అనేది పేరుకోకుండా ఒక వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ని శాశ్వతంగా అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయనున్నామన్నారు. దానికి సంబంధించి అవసరమైన రెండు ఎకరాలు గుర్తించి ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ మాకు అప్పజెప్తామని చెప్పడం జరిగిందన్నారు. ఆ విధంగా చెత్తకు సంబంధించి ఒక శాశ్వత పరిష్కారాన్ని అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు అందించబోతున్నామని తెలిపారు. నిర్దేశిత గడువులోపు సదరు జిగ్మా కంపెనీ లెగసీ వేస్ట్ ను క్లియర్ చేయకుంటే ఏజెన్సీ మార్పునకు కూడా చర్యలు తీసుకుని టైం లైన్ లోపు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ పబ్లిక్ హెల్త్ రామ్మోహన్ రెడ్డి, ఆర్డిఎంఎ అనంతపురము నాగరాజు, ఈఈ మున్సిపల్ కార్పొరేషన్ షాకీర్, ఈఈ పబ్లిక్ హెల్త్ ఆదినారాయణ, జిగ్మా కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







# స్క్రబ్ టైఫస్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన



**మడకశిర, మేజర్ న్యూస్:** మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో ఉన్న బాలికల జిల్లా పరిషత్ పాఠశాల వద్ద శుక్రవారం స్క్రబ్ టైఫస్ వ్యాధి పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా మాట్లాడుతూ, ఈవ్యాధి చిగ్గర్ మైట్ అనే క్రిమి కాటుద్వారా ఓరియంటియో సుషుగామీ పేరుగల బ్యాక్టీరియా వలన సంక్రమిస్తుందన్నారు., ఈ చిగ్గర్ మైట్ అనే క్రిమి గడ్డివాములు ,పొలాలు, పొదలు, పశువులపాకలు, వ్యవసాయ క్షేత్రాలలో ఆవాసం ఉంటుందని, వీటిలో పనిచేయు వారికి ఈ వ్యాధిప్రమాదం ఉంటుందన్నారు. కాబట్టి పొలాలలో, పశువుల పాకలో, మైట్ గడ్డివాములలో పనిచేసే రైతులు, కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈవ్యాధి ఒకరి నుంచి ఒకరికి వ్యాపించదన్నారు. స్క్రబ్ టైఫస్ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, చికిత్స ద్వారా ఈ వ్యాధి నయమవుతుందన్నారు. ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు హిందూపురం,, అనంతపురం జిల్లా ఆసుపత్రులలో నిర్వహిస్తున్నారని అదేవిధంగా స్క్రబ్ వ్యాధికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సలు అందిస్తున్నారని వారు విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థినిలచే స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా,ఆరోగ్య కార్యకర్త రమేష్ కుమార్, ఏ ఎన్ ఎం ప్రతిభ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో షాకింగ్ ఘటన!!

**భార్యపై గన్ను చూపించి, బెదిరించిన జిమ్ నిర్వహకుడు, లైసెన్సు లేని కంట్రీ మేడ్ తుపాకీ స్వాధీనం!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరాన్ని కుదిపేసిన ఒక కలవరపరిచిన సంఘటన వెలుగులోకి వచ్చింది. పట్టణంలో ఐదు చోట్ల జిమ్‌లను నిర్వహిస్తున్న ప్రముఖ జిమ్ నిర్వాహకుడు, తన భార్యపై, కంట్రీమేడ్, గన్ను చూపించి బెదిరించిన ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

### గన్ కల్చర్‌కు జిమ్ నిర్వాహకుడే ఉదాహరణ?

గతంలో పలుమార్లు బెదిరింపు కాల్స్ రావడం వల్ల ప్రాణహాని భయపడి గ్వాలియర్ నుంచి కంట్రీ మేడ్ గన్ తెప్పించుకున్నట్లు తెలుస్తోంది. లైసెన్సు లేకుండా తెచ్చుకున్న ఈ తుపాకీని ఇంట్లోనే దాచిపెట్టే వాడు. ప్రాణాపాయం వస్తుందేమోనన్న సందేహంతో "ముందు జాగ్రత్త" పేరుతో గన్నును తెచ్చుకున్నాడనే సమాచారం.

### విడిపోయిన దాంపత్యం.. ప్రమాదంలోకి, గన్ వ్యవహారం!!

గత కొన్ని రోజులుగా భర్త,భార్యల మధ్య విభేధాలు తీవ్ర స్థాయికి చేరాయి. కుటుంబ వాతావరణం ఉద్రిక్తంగా మారిన సమయంలో, కోపం ఆగ్రహంగా మారి భార్యపై గన్ను చూపిస్తూ "చంపేస్తా" అని బెదిరించినట్లు ఆరోపణ. ఈ దృశ్యంతో భయంతో వణికిపోతూ భార్య షాక్‌కు గురైంది. కొన్ని రోజులుగా ఇంట్లో తుపాకీ ఏమిటని ప్రశ్నిస్తుండగా, భర్త దానికి చుట్టూ తిరుగుతూ సమాధానాలు ఇస్తున్నాడని తెలిసింది.



### భార్య ఫిర్యాదు, పోలీసుల రంగప్రవేశం!!

ప్రాణభయంతో బాధిత మహిళ రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించింది. అక్కడి నుంచి కేసును మహిళా పోలీస్ స్టేషన్‌కు రిఫర్ చేశారు.

### లోతైన దర్యాప్తులో మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా!!

మూడు రోజులుగా దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా ముందుండి కుటుంబ నేపథ్యం, గన్ తెచ్చుకున్న విధానం, బెదిరింపు వివరాలు అన్నింటినీ పరిశీలిస్తున్నారు.

### కంట్రీమ్ మేడ్,తుపాకీ స్వాధీనం, కేసు నమోదు!!

నిన్నటి రోజు రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలోని పోలీసులు గన్నును, బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్సు లేని గన్ ఉంచుకున్నందుకు, దానిని ఉపయోగించి భార్యను బెదిరించినందుకు బహుశా ఆర్మ్స్ యాక్ట్‌తో పాటు పలు సెక్షన్లలో కేసు నమోదు చేసినట్లు సమాచారం.

**స్థానికాల్లో చర్చ!!.** జిమ్ రంగంలో పేరున్న వ్యక్తి ఇలాంటి చర్యకు పాల్పడడం.. కుటుంబ కలహాల్లో గన్ వరకు వెళ్లడం.. అనంతపురంలో "జిమ్‌లలో పెరుగుతున్న గన్ కల్చర్?" అనే కొత్త ప్రశ్నను లేవదీస్తోంది.? పూర్తిస్థాయిలో వివరాలు తెలియాల్సి ఉంది.

# బోరంపల్లిలో ఘనంగా వాటర్ షెడ్ మహోత్సవం

**విద్యార్థుల తో ర్యాలీ నిర్వహించిన అధికారులు.**



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ని బోరంపల్లి గ్రామం లో వాటర్ షెడ్ మహోత్సవాలు వాటర్ షెడ్ చైర్మన్ రామాంజినేయులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈపిడి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ డి కృష్ణ చైతన్య, పిడి శ్రీ విద్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామం లో పచ్చదనం, పరిశుభ్రత పాటించాలన్నారు. వర్షపు నీటిని సంరక్షించుకోవాలన్నారు. నీటిని వృధా చేయకూడదన్నారు. అలాగే గ్రామం లో రూ. 1.94లక్షలతో ఫారం ఫండ్ పనులు చేపట్టేందుకు భూమి పూజ చేశారు. అనంతరం గ్రామం లో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వాటర్ షెడ్ వైస్ చైర్మన్ మల్లికార్జున, ధర్మ కర్త రంగారెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షులు వెంకటేశులు, సీనియర్ నాయకులు, మరెన్న, వాటర్ షెడ్ టెక్నికల్ అసిస్టెంట్ లు శేషు, వీరన్న లు ఉన్నారు.

# అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణకు హాజరైన రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిదారాజు

## సాదర ఆహ్వానం పలికిన అనంతపురం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు నిషిత రాజు కు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య సాధర స్వాగతం పలికారు. అనంతపురం కేంద్రంగా శుక్రవారం అటల్ – మోడీ సుపరిపాలన యాత్రలో భాగంగా హాజరైన రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు నిషిద రాజును మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య మహిళలతో కలిసి మహిళా మోర్చా తరపున పూల బొకేతో హృదయపూర్వక స్వాగతం పలికారు. అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి వేడుకల్లో భాగంగా అటల్ – మోడీ సుపరిపాలన యాత్రను రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగిస్తామని నిషిదా రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి మంత్రులు, శాసనసభ్యులు, పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు..

## ఇబ్బందుల్లో ప్రయాణికులు



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం పరిధిలోని రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగిపోవడంతో ప్రయాణికులు చివరి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని గోవిందవాడ క్రాస్ నుండి కలవల్లి, బల్లలగుడం రహదారికి ఇరువైపులా కంపచెట్లు, రోడ్డుకు పెద్ద దిబ్బలు ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వచ్చే వాహనానికి వాహనదారుడు సైడ్ ఇస్తే కంప చెట్లు ముఖానికి తగిలి గాయాల పాలవుతున్నారు. కంప చెట్లు తొలగించమని అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వాహనాచోదకులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళలో వాహనాదారులు ఈ రహదారి మీద రావడానికి పడరాన్ని పాటుపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డుకి ఇరువైపుల ఉన్న కంపచెట్లను తొలగించవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

# కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయండి



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తిలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులు తెలియజేశారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ విశాలాక్షి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జడ్పిటిసిలు, సర్పంచులు మాట్లాడుతూ పట్టణంలో కందుల కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని కందుల కొనుగోల కేంద్రం ఏర్పాటు చేయాలని వారు తెలియజేశారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాలలో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. అధికారులు గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలపై దృష్టి సాధించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. వీటితో పాటు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ, ఎంపిటిసి ఈరన్న గౌడ్, ధనుంజయ, సర్పంచులు రమేష్ తో పాటు తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో మృతి చెందిన గంగమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వైసిపి యువనేత ప్రణయ్ రెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలం గంగవరం గ్రామంలో ఎగువపల్లి ఎర్రిస్వామి తల్లి ఎగువపల్లి గంగమ్మ సోమవారం రాత్రి కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న వైసిపి జోనల్ ఇంచార్జ్ ప్రణయ్ రెడ్డి గంగవరం గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం మరియు బెలుగుప్ప మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలువపల్లిలో వైసీపీ గ్రామ కమిటీ సభ్యుల ఎన్నిక

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువ పల్లి గ్రామంలో వైస్సార్ గ్రామ కమిటీ అధ్యక్షులను, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలువ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా బి మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎంపీ మోహన్, యువజన విభాగం అధ్యక్షుడుగా వి. ప్రసాద్ ఉపాధ్యక్షుడిగా ఈ వరప్రసాద్ అలాగే రైతు విభాగం అధ్యక్షులుగా ఎస్ లక్ష్మ నాయక్, ఉపాధ్యక్షుడుగా కె ఆదినారాయణ, మహిళా విభాగం అధ్యక్షులుగా వి యశోద, మరియు ఉపాధ్యక్షురాలుగా ఎం సునీతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్దన్న, పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, మాజీ సర్పంచ్ తిమ్మప్ప, భీమిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఫక్రుద్దీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

